జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన


NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 235 | హైదరాబాద్, జూన్ 14 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00




న్యూఢిల్లీ, జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి:దేశ ప్రధమ పౌరుడు రాష్ట్రపతి. ప్రస్తుతం ఈ పదవిలో ఉన్న రామ్నాథ్ కోవింద్ పదవీ కాలం వచ్చే ఏడాదితో ముగియనుంది. దీంతో ఈలోపు.. రాష్ట్రపతి పదవికి ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. అయితే.. ఇదేమీ ఆషామాషీ వ్యవహారం కాదు. ఎలక్టోరల్ కాలేజీలో సభ్యులైన ఎంపీలు ఎమ్మెల్యేల ఓట్లు అత్యంత కీలకం. అయితే.. ఇప్పుడు దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ.. ప్రాంతీయ పార్టీలే బలంగా ఉన్నాయి. దీంతో రాష్ట్రపతి ఎన్నికలో వీరి పాత్రే ఎక్కువ. ఫలితంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కానీ కాంగ్రెస్ కానీ.. రాష్ట్రపతి అభ్యర్థిని నిలబెడితే.. ఎలక్టోలర్ కాలేజీల మద్దతు తప్పనిసరి.ప్రస్తుతం కాంగ్రెస్ కు రాష్ట్రాల్లో బలం లేకుండా పోయింది. దీంతో ఈ పార్టీ రాష్ట్రపతి అభ్యర్థిని ఒంటరిగా ప్రకటించే అవకాశం లేదు. దీంతో యూపీఏ కూటమితో కలిసి పోటీకి దిగే అవకాశం ఉంది. ఇక బీజేపీ విషయానికి వస్తే.. యూపీ సహా కొన్ని రాష్ట్రాల్లో బలంగానే ఉన్నప్పటికీ.. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల్లోనూ ఆశించిన విధంగా మాత్రం పుంజుకోలేక పోయింది. అదేవిధంగా కీలకమైన రాష్ట్రం పశ్చిమ బెంగాల్లోనూ బీజేపీ ఆశించిన విధంగా విజయం దక్కించుకోలేక పోయింది. దీంతో త్వరలోనే జరగనున్న మరో ఐదు రాష్ట్రాల ఎన్నికలపై ఆధారపడింది.ఒక వేళ ఆయారాష్ట్రాల్లో బీజేపీ పుంజుకుంటే ఓకే. లేకపోతే.. మాత్రం బీజేపీ ఇతర ప్రాంతీయ పార్టీలపై ఆదారపడి రాష్ట్రపతి ఎన్నికలకు వెళ్లాలి. ఇదిలావుంటే.. మరోవైపు.. ఎన్డీయే కూటమి పార్టీలు.. రాష్ట్రపతి పీఠంపై కన్నేశాయి. ఇప్పటికే కేంద్ర మాజీ మంత్రి శరద్ పవార్.. రాష్ట్రపతిరేసులో ఉన్నారు. ఆయన ప్రయత్నాలు ఆయన చేస్తున్నారు. బీజేపీ బలంగా ఉంటే.. ప్రస్తుతం ఉన్న రామ్నాథ్కోవింద్నే కొనసాగించే అవకాశం ఉంది.ఒకవేళ బీజేపీ కనుక బలం పుంజుకోని పక్షంలో ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతారని భావిస్తున్న శరద్ పవార్కు మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఏపీ తెలంగాణ సహా ఒడిసా తమిళనాడు రాష్ట్రాలు ఎటు మద్దతు తెలిపే అవకాశం ఉంది? అనేది ప్రధాన ప్రశ్న. మరీ ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలు ఎటు ఉంటాయి? ఏపీ సీఎం జగన్ తెలంగాణ సీఎం కేసీఆర్లు ఎలాంటి వ్యూహాలతో ముందుకు సాగుతారు? అనే ప్రశ్నలు తెరమీదికి వస్తున్నాయి.తెలంగాణ సీఎం కేసీఆర్.. బీజేపీతో వైరంతో ఉన్నారు. రాష్ట్రంలో పాగావేయాలని.. భావిస్తున్న బీజేపీ నేతలు.. కేసీఆర్ను విమర్శించడంతోపాటు కేంద్ర ప్రభుత్వంతమకు సరైన విధంగా సహకరించడం లేదని కేసీఆర్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ ఒంటరిగా నిలిచినా.. ఈ దఫా ఆయన మద్దతు తెలపకపోవచ్చు. దీంతో ఎన్డీయే వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది.ఇక ఏపీ సీఎం జగన్ గత రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రామ్ నాథ్ కోవింద్కుమద్దతు ప్రకటించారు. ఇప్పుడు కూడా కేంద్రంతో సంబంధాలు బాగానే ఉన్నాయి. అయితే.. నిధులు ప్రత్యేక హెూదా.. తదితర అంశాలపై మాత్రం కొంత వివాదం నడుస్తున్నా.. రాష్ట్రపతి ఎన్నిక విషయంలో దాదాపు బీజేపీ కే మొగ్గు చూపే అవకాశం ఉంది. ఒకవేళ కాని పక్షంలో ఎన్డీయేకి మద్దతు ప్రకటించే ఛాన్స్ ఉంటుంది. మరి ఏం చేస్తారో చూడాలి.

## అందరి భాగస్వామ్యంతోనే నూరుశాతం అభివృద్ధి:కేసీఆర్



హైదరాబాద్, జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి:పల్లె, పట్టణ ప్రగతిపై అదనపు కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలోని పల్లెలు, పట్టణాలు నూటికి నూరుశాతం అభివృద్ధిని సాధించేందుకు అందరి భాగస్వామ్యం అవసరమన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిపై ప్రగతిభవన్లో సీఎం కేసీఆర్ ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులకు సీఎం దిశా నిర్దేశం చేశారు.పల్లెలు, పట్టణాలను ప్రగతి పథంలో నడిపించేందుకు అంతా రెడీ కావాలన్నారు. ఇందులో భాగంగా తాను కూడా ఓ జిల్లాను దత్తత తీసుకోనున్నట్లు సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. అదేవిధంగా పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.సర్పంచులకు కిందిస్థాయి ఉద్యోగులకు తెలియని విషయాలను నేర్పిస్తూ, వారి సామర్థ్యాలను పెంచుతూ వారిని గ్రామాభివృద్ధిలో భాగస్వాములను చేయాలని ఆదేశించారు. గ్రామాభివృద్ధిలో కేరళ ఆదర్శంగా నిలిచిందని కేరళ పర్యటనకు కొంతమంది అదనపు కలెక్టర్లను, డీపీవోలను ఎంపిక చేసి పంపాలని సీఎస్ను సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఢిల్లీ, తమిళనాడు ప్రభుత్వాలు అమలు చేస్తున్న కొన్ని పథకాలను తెలంగాణ కూడా ఆదర్శంగా తీసుకున్నదన్నారు.

## జమ్మూ కశ్మీర్ విషయంలో...
## మరో కీలక నిర్ణయం!

శ్రీనగర్,జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి: జమ్మూ కశ్మీర్ విషయంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అతి తర్వలోనే జమ్మూ కశ్మీర్కు రాష్ట్ర హెూదా కల్పించి, ఎన్నికలను నిర్వహించే దిశగా కదులుతోంది. ఈ రెండు అంశాలపై అక్కడున్న అన్ని రాజకీయ పార్టీలను కూడగట్టి, వారి వారి అభిప్రాయాలను తీసుకోనుంది. (మిగతా 3లో..)



## రేపటి నుంచి ఖాతాల్లోకి రైతుబంధు నిధులు..

హైదరాబాద్, జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి:రైతులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. రైతుల ఖాతాల్లో రైతుబంధు నగదు జమ చేసేందుకు ఏర్పాట్లు పూతయ్యాయని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ నెల 15 నుంచి రైతుబంధు పథకం నిధుల విడుదల నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేశారు. మంగళవారం నుంచి రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని అన్నారు. రైతుబంధు పథకానికి అర్హులైన రైతుల జాబితా సీసీఎల్ఏ అందజేసిందని వెల్లడించారు. రైతుబంధు పథకానికి 63.25లక్షల మంది రైతులు అర్హులుగా ఉన్నారని మంత్రి స్పష్టం చేశారు. ఈ పథకానికి 63,25,695 మంది అర్హులైన రైతులకు చెందిన 150.18లక్షల ఎకరాలకు 7508.78 కోట్ల రూపాయలు అవసరమవుతాయని మంత్రి నిరంజన్ రెడ్డి వివరించారు. గత యాసంగి కన్నా 2.81లక్షల మంది రైతులు పెరిగారనినూతనంగా 66,311ఎకరాలు ఈ పథకంలో చేరాయని మంత్రి తెలిపారు. రైతుబంధు నిధులు ఈ నెల 15 నుంచి 25 వరకు రైతుల ఖాతాలలో జమ అయితామని వ్యవసాయశాఖ మంత్రి స్పష్టం చేశారు.బ్యాంకుల విలీనంతో ఐఎఫ్ఎస్?సీ కోడ్?లు మారిన ఖాతాదారులు ఆందోళన చెందవద్దని ఏమైనా అనుమానాలుంటే స్థానిక




వ్యవసాయాధికారులు నివృత్తి చేస్తారని తెలిపారు. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 4,72,983 మంది రైతులు అర్హులుండగా 12.18 లక్షల ఎకరాలకు 608.81 కోట్లు నిధులు అవసరం అవుతాయన్నారు. నెల 10వ తేదీ వరకు మొత్తం 2.22 లక్షల మంది రైతులను పార్ట్ బీ నుంచి పార్ట్– ఏ ఖాతాల్లోకి మార్చినట్లు రెవెన్యూశాఖ అధికారులు వెల్లడించారు. వీరి పేర్లకు వారి బ్యాంకు అకౌంట్ నెంబర్, (మిగతా 3లో..)

## సొంత జాగాల్లోనే డబుల్ బెడ్ రూం ఇండ్లు :హరీశ్ రావు



సిద్దిపేట,జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి: రాబోయే కొద్ది రోజుల్లో సొంత జాగాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నామని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్తో కలిసి మంత్రి హరీశ్ రావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో రూ.3 కోట్ల 72 లక్షల 40 వేల వ్యయంతో నిర్మించిన 56 డబుల్ బెడ్ రూం ఇండ్లకు మంత్రులు ప్రారంభోత్సవం చేశారు. పండుగ వాతావరణంలో మంత్రుల సమక్షంలో లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..కరోనాతో ఖర్చు పెరిగింది. ఆదాయం తగ్గింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కూడా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో ఈ యాసంగిలో భూమికి బరువు పెరిగేంత వడ్ల దిగుబడి వచ్చిందని మంత్రి తెలిపారు. యాసంగిలో ఎన్నడూ లేనివిధంగా 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసిందని స్పష్టం చేశారు.గజ్వేల్లో 60 వేల ఎకరాలలో ఎండి పోయి పంటను కాళేశ్వరం ప్రాజెక్ట్ నీళ్లతో కాపాడుకున్నాం. కొడకండ్ల డబుల్ బెడ్ రూం కాలనీకి ప్రధాన రోడ్డు నుంచి బీటీ రోడ్డు, స్ట్రీట్ లైట్స్ వేయిస్తాం. అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేస్తామని హామీనిచ్చారు.కొడకండ్లలోని ఖాళీ రోడ్లను జీపీకి రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. కొడకండ్ల గ్రామంలోని రేషన్ లేని పేద ప్రజలకు రేషన్ కార్డు లు 15 రోజుల్లో అందిస్తాం. అర్హులకు ఆసరా పెన్షన్ లు అందిస్తామన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..లబ్ధిదారుల కండ్లలో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు.లబ్ధిపొందిన వాళ్లే ప్రభుత్వాన్ని విమర్శిస్తే (మిగతా 3లో..)

Ph : 040-23233989
SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
SNEHA MACS | SNEHA CLUB
E-mail : info.hyd@snehamacsltd.com
Visit us : www.snehamacsltd.com
బహుజన బ్యాంకు నిర్మాణం కోసం
రండి.. కదలి రండి...!
బహుజన ఆర్థికాభివృద్ధితోనే కులరహిత సమాజం ఏర్పడుతుంది. - డా॥ బి.ఆర్. అంబేడ్కర్
బ్యాంకులు, బహుజనులకు అప్పులు సరిగా ఇవ్వట్లేదు అనేది బహిరం రహస్యం, స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటిని గత 12 సం॥ల క్రితం స్థాపించి, 30 వేల కుటుంబాలకు ఆర్థిక పరమైన సేవలను అందిస్తూ.. డిపాజిట్ హోల్డర్లకు అధిక వడ్డీలను ఇస్తుంది.
SNEHA GROUP OF ORGANISATIONS 20 YEARS CELEBRATIONS
బహుజనులకు విజ్ఞప్తి
మన బ్యాంకుల్ని మనం నిర్మించుకున్నపుడే బహుజనుల ఆర్థిక అభివృద్ధ జరుగుతుంది. బహుజన బ్యాంక్ నిర్మాణ క్రమంలో మీరు స్నేహ మాక్స్‌లో సభ్యులుగా చేరి, మీకు తోచిన విధంగా డిపాజిట్ చేసి అధిక వడ్డీని పొందుతూ మీ తోటి పేద బహుజనులకు సహరించండి.
స్నేహ పెన్షన్ స్కీమ్‌లో చేరండి
సంవత్సరానికి 11% వడ్డీ చొప్పున
ఒక లక్ష డిపాజిట్ పై రూ. 11,000/- పొందండి.
నెలవారి వడ్డీ కూడా పొందే సౌకర్యం.
మీ డిపాజిట్ 7 సం.లో రెట్టింపు
బహుజన బ్యాంకు నిర్మాణంలో భాగస్వామ్యంకై
రండి... కదలిరండి...!
జై ఫూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్
Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs
ఫౌండర్ & ఛైర్మన్
సంప్రదించండి
హైదరాబాద్ 7660027682 7842106355
పొన్నూరు 998991763
విజయవాడ 9000621111
తిరుపతి 94400 77239
విశాఖపట్నం 0891-2791205 7660027696

# నారుమడి కన్నా.. నేరుగా వేసుకోవడం లాభదాయకం

## అదునాతన పద్దతులు పాటించడం తోనే అదిక దిగుబడి
## విత్తనాల ఎంపిక, ఎరువుల వాడకం సాగులో కీలకం
## అంతర పంటల సాగు తో రైతులకు అదనపు ఆదాయం
## ప్రజాపాలన తో కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్వర్ నాయక్



**(వెంకటస్వామి కామెర)**

ప్రజాపాలన జిల్లా ప్రతినిధి, జూన్12, ప్రజాపాలన రైతుకు వ్యవసాయం బారమైపోతున్న నేపథ్యంలో ఆదునిక సాగు వైపు రైతులు దృష్టి సారించాలని కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్వర్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం ప్రజాపాలన తో మాట్లాడారు. వర్షాకాలంలో పంట సాగు పద్దతులు , ఎరువులు, విత్తనాలు ఎంపికలో తీసుకోవాలసిన జాగ్రత్తలు మొదలైన ఆంశాలపై అయన అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారుమడి కన్నా నేరుగా వరి విత్తనాలు వేసుకోవడం లాభదాయకం అన్నారు. దీంతో పెట్టుబడులు తగ్గించుకుని మంచి.దిగుబడి పోందవచ్చని పేర్కొన్నారు. రైతులుఆదునాతన పద్దతులు పాటించడం తోనే అదిక దిగుబడి పోందగలుగుతారని తెలిపారు. నాసిరకం విత్తనాలవలన పంట పై పూర్తిగా ప్రభావం చూపుతుందని , విత్తనాల ఎంపిక, ఎరువుల వాడకం సాగులో కీలకంగా చూడాలని పేర్కొన్నారు. కంది మిర్చీ , పత్తి తదితర వాణిజ్య పంటల సాగు చేస్తున్న రైతులు అదనపు ఆదాయం కోసం అంతర పంటలను ప్రోత్సాహించాలని అన్నారు.

**విత్తనాలను వెదజల్లడం, వరుసలో వేసుకోవడం**

వర్షాకాలంలో వరి పంట వేసే రైతులు సాధారణంగా నారుమడి పద్ధతిలో మొదట నారుని పెంచి ఆ తర్వాత ప్రధాన పొలంలో నాట్లు వేసుకోవడం జరుగుతుంది. ఈ పద్ధతిలో అధిక సంఖ్యలో పనివారు అవసరం పడడంతో పాటు నారుమడి పెంపకానికి అదనపు ఖర్చులు అవుతాయి. ఈ సందర్భంలో రైతులు నేరుగా విత్తనాలను వెదజల్లడం లేదా వరుసలో వేసుకోవడం ద్వారా లాభాలు పోందవచ్చని తెలిపారు.

1) నారుమడి కంటే నేరుగా విత్తుకునే పద్ధతి సులువైనదని , తొందరగా వేసుకునే వీలు ఉ ండడంవల్ల ఎటువంటి ఆలస్యం లేకుండా సరైన సమయంలో పంటను మొదలుపెట్టవచ్చు.

2) నేరుగా విత్తుకునే విధానంలో కూలీల సంఖ్య తగ్గి ఖర్చులు తగ్గించుకునే అవకాశం ఉంది. నేరుగా విత్తుకునే విధానంలో పంట కాలపరిమితి తగ్గి తొందరగా చేతికి వస్తుంది. నారుమడి విధానంలో కంటే నేరుగా విత్తుకునే విధానంలో పంట కాల పరిమితి తక్కువగా ఉ ండటం వల్ల నీటి యొక్క వినియోగం తగ్గి వనరులపై ఒత్తిడి తగ్గుతుంది. నేరుగా విత్తుకునే విధానంలో ఖర్చులు తగ్గించుకోవడం వల్ల రైతులకు వ్యయం: లాభం అంశంలో సానుకూల ఫలితాలు వస్తాయని తెలిపారు.

**తప్పనిసరిగా అంతర వంటలు వేసుకోవాలి**

వర్షాకాలం పత్తి వేసుకునే రైతులు తప్పనిసరిగా అంతర పంటలు వేసుకోవాలన్నారు. ముఖ్యంగా కంది , పెసర వంటి పంటలు పత్తి పంటలో అంతరపంటగా బాగా ఉ పయోగపడ తాయని , అదేవిధంగా కంది పంటను పత్తిలో ప్రతి 4 లేదా 6 లేదా 8 సాల్ల పత్తికి ఒక సాలు కంది వేసుకోవడం వల్ల మంచి ఉ పయోగాలున్నాయని తెలిపారు అంతర పంట ద్వారా అదనపు ఆదాయాన్ని పొందడమే కాకుండా ఒకవేళ ప్రధాన పంటలో నష్టం కలిగినట్లయితే అంతర పంట ఆ నష్టాన్ని పూడ్చు కలుగుతుందని తెలిపారు.

**స్వచ్ఛరక్షణ చర్యలు చేపట్టాలి**

కంది పప్పు జాతి పంటలను వేసుకోవడం వల్ల భూమిలో నత్రజని స్థిరీకరణ పెరిగి రసాయనిక ఎరువుల మీద ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఎండిన తర్వాత రాలే కంది ఆకులు నేలలోని కర్బన్ శాతాన్ని పెంచడమే కాకుండా పంటకు ఉపయోగపడే సూక్ష్మజీవుల సంఖ్యను పెంచుతాయని పేర్కొన్నారు. కంది పంట వేసుకునే రైతులు తప్పనిసరిగా కిలో విత్తనానికి 10 గ్రాముల ట్రైకోడెర్మా విరిడినీ కలుపుకుని విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ విధంగా చేసుకోవడం వల్ల కంది పంటకు వేరు కుళ్లు తెగులు (ఎండు తెగులు) ఆశించకుండా ఉ ంటుందని అన్నారు.

**విత్తన శుద్ధిని పాటించాలి**

వర్షాకాలంలో రైతులు వరి వేసుకునేముందు విత్తన శుద్ధినీ తప్పకుండా పాటించాలని తెలిపారు.

వరిలో సాధారణంగా నేల నుండి మరియు విత్తనాల ద్వారా సంక్రమించే శిలీంద్రాల ను , బ్యాక్టీరియాను నిర్మూలించడానికి విత్తనశుద్ధి తప్పనిసరని పేర్కొన్నారు. వరి పంటలో విత్తన శుద్ధి తడి , పొడి విధానాల ద్వారా చేయవచ్చని ,తడి విత్తనశుద్ధి పద్ధతిలో ఒక గ్రామ్ కార్బండిజమ్ ను ఒక లీటరు నీటిలో కలిపి ఒక కిలో విత్తనాలు లీటర్ నీటిలో 24 గంటల సమయం నానబెట్టి తరువాత మండే కట్టి మొలకలు వచ్చిన తర్వాత పొలంలో వేసుకోవాలని సూచించారు.

పొడి విధానంలో నాణ్యమైన విత్తనాలను సేకరించి వాటికి 3 గ్రాముల కార్బండిజమ్ కలిపి మూడు గంటలు ఉంచిన తర్వాత వాడుకోవాలని పేర్కొన్నారు. వ్యవసాయశాఖ అధికారుల సలహాలు సూచనలు తీసుకుని ఆదునికవ్య వసాయ పద్దతులు పాటిస్తూ రైతులు అధికదిగుబడులు పోందాలని ఆయన కోరారు.

## మండలంలో ఇద్దరికీ కరోనా పాజిటివ్ కేసులు

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వలిగొండ,వర్కట్ పల్లి,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో అదివారం 243 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో ఇద్దరికీ పాజిటివ్ నిర్దారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హెూమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్లు సుమన్ కళ్యాణ్,కిరణ్ కుమార్,స్వామి లు తెలిపారు.

## వీధి వ్యాపారస్తులకిచ్చిన రుణాలను మాఫీ చేయాలి:ఎల్తూరి శంకర్



బెల్లంపల్లి జూన్ 13 ప్రజా పాలన ప్రతినిధి:గతంలో లాక్ డౌన్ సందర్భంగా వీధి వ్యాపారస్తులకు ఇచ్చిన పదివేల రూపాయల రుణాలను మాఫీ చేయాలని తెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంఘం బెల్లంపల్లి ప్రధాన కార్యదర్శి ఎల్తూరి శంకర్ విజ్ఞప్తి చేశాడు.ఆదివారం నాడు ఆయన మాట్లాడుతూ రెండో విడత లాక్ డౌన్ సందర్భంగా గత మూడు నెలలుగా పనులు చేసుకోలేక కుటుంబాలను కూడా పోషించు కోలేని పరిస్థితులు నెలకొన్నాయని ఇలాంటి పరిస్థితుల్లో మానవత్వంతో గతంలో మొదటి విడత తీసుకున్న పది వేల రూపాయల రుణాలను ప్రభుత్వాలు మాఫీ చేయాలని ఆయన అన్నారు.

## మాస్కులు పంపిణీ చేసిన 12వ వార్డు కౌన్సిలర్ నెల్లి లత రమేష్



బెల్లంపల్లి జూన్ 13 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి మునిసిపల్ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి నెల్లి శ్రీలత రమేష్ కాల్ టెక్స్ ఏరియాలో మాస్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 12వ వార్డు కాల్ టెక్స్ ఏరియాలో కరోనా రెండో విడత ఉ ధృతంగా విజృంభిస్తున్న తరుణంలో స్థానిక సెయింట్ మేరీస్ యాజమాన్యం సహకారంతో కూరగాయల మార్కెట్ మరియు వివిధ షాప్ లలో పనిచేస్తున్న వారికి 150 మందికి మాస్కులు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు నెల్లి రమేష్, సెయింట్ మేరీస్ పాఠశాల కరస్పాండెంట్ జాన్ ప్రాన్సిస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జై శ్రీమన్నారాయణ శ్రీమతే రామానుజాయ నమః



మధిర ప్రజా పాలన ప్రతినిధి 13వ తేదీ మున్సిపాలిటీ మధిర వికాస తరంగిణి మధిర శాఖ వారి ఆధ్వర్యంలో ఈరోజు2 వ రోజు రాత్రి మధిర ప్రభుత్వ ఆసుపత్రి నందు కరోనా పాజిటివ్ వచ్చి చికిత్స పొందుతున్న పేషెంట్లకు వికాస తరంగిణి ( ఆహారతరంగిణి ) ఆధ్వర్యంలో మధిరకు చెందిన శ్రీ ధ్యాన చక్ర హీలింగ్ పీఠం వ్యవస్థాపకులు మహంకాళి రామకృష్ణ తిలక్ గారి ఆర్థిక సహకారంతో భోజనం ప్యాకెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి మధిర శాఖ అధ్యక్షులు కుంచం కృష్ణారావు మరియు కమిటీ సభ్యులు చారుగుండ్ల నరసింహమూర్తి, కురువెళ్ళ కృష్ణ, కోమటీడి శ్రీనివాసరావు, దాచేపల్లి రాము, నంబూరు మురళీకృష్ణ, గొండేల సూర్యప్రకాశరావు, కొల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీజేపీ యువ మోర్చా మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధిగా నాగరాజ్ గౌడ్



మేడిపల్లి, జూన్13 (ప్రజాపాలన ప్రతినిధి) : భారతీయ జనతా యువ మోర్చా మేడ్చల్ మల్కాజ్ గిరి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధిగా ఉప్పలకు చెందిన నాని నాగరాజ్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు చల్ల ప్రభాకర్ అధికార ప్రతినిధిగా నాగరాజ్ గౌడ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా అధికార ప్రతినిధిగా నియమితులైన నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలను అందర్నీ కలపకపోతు బీజేపీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ పదవిలో నియమించినందుకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మేడ్చల్బిమల్కాజ్ గిరి జిల్లా అర్బన్ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, రాష్ట్ర యువమోర్చ అధ్యక్షులు భానుప్రకాష్, జిల్లా అధ్యక్షులు చల్ల ప్రభాకర్ మరియు ఉప్పల్ సీనియర్ బీజేపీ నాయకులు గొరిగే కృష్ణ, శామీర్పేట ధర్మారెడ్డి, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ, బొంగు రమేష్ గౌడ్, కొల్లు బాలరాజ్, రెడ్డిగారి దేవేందర్ రెడ్డి,రెవెళ్లి రాజులకు హృదయ పూర్వక ధన్యవాదాలు నాగరాజ్ గౌడ్ తెలియజేశారు.

## లాక్ డౌన్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలి:డిసిపి నాయక్




మధిర జూన్ 13 ,,,లాక్ డౌన్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నాయక్ సూచించారు ఆదివారం మధిర సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కచ్చితంగా లాక్ డౌన్ నిబంధనలను పాటించాలన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత రహదారులపై ఎవరైనా కనిపిస్తే కేసులు నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. లాక్ డౌన్లో మినహాయింపు పొందిన వారు తప్పనిసరిగా గుర్తింపు కార్డును వెంట తీసుకొని వారివారి విధులకు హాజరు కావాలన్నారు. కరోనా మహమ్మారి పారదోలేందుకు కృషి చేస్తున్న చర్యల్లో భాగంగా రాష్ట్రప్రభుత్వం కఠినతరమైన లాక్ డౌన్ ను పెట్టిందన్నారు. ప్రజలు కూడా తప్పనిసరిగా సహకరించవలసిందిగా ఆయన కోరారు. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత రహదారులపై వాహనాలు కనిపిస్తే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. మధిర సర్కిల్ పరిధిలో ఇరవై నాలుగు చోట్ల ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసి లాక్ డౌన్ను 8 మంది ఎస్ఐలు 10 మంది ఏఎస్ఐలు, 12 మంది హెడ్ కానిస్టేబుళ్ళ, 15 మంది అదనపు సిబ్బంది 50 మంది కానిస్టేబుళ్లు 20 మంది హెూంగార్డుల తో పోలీస్ అధికారులు లాక్ డౌన్లో ను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మధిర సర్కిల్ పరిధిలో మాస్కులు లేకుండా తిరుగున్న 1177 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. లాక్ డౌన్ ఈ సమయంలో షాపులు తెరిచిన 1855 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా లాక్ డౌన్ నిబంధనలకు వ్యతిరేకంగా రహదారులపై వచ్చిన 542 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. భౌతిక దూరం పాటించకుండా గుంపులుగుంపులగా ఉన్న 322 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. అనవసరంగా ప్రజలెవరూ రహదారుల మీదకు రావద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈపాస్ లేకుండా ఆంధ్రా నుంచి వచ్చే వాహనాలకు అనుమతి లేదన్నారు. ఈ సమావేశంలో వైరా ఏసిపి సత్యనారాయణ మధిర సిఐ మురళి టౌను, రూరల్ ఎస్సైలు సతీష్ కుమార్, రమేష్ కుమార్ పాల్గొన్నారు.

**లాక్డౌన్ నిబంధనలకు ప్రజలు సహకరించాలి**

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాలనుసారం లాక్డౌన్ నిబంధనలకు మధిర ప్రాంత ప్రజలు సహకరించాలని ఖమ్మం అడిషనల్ డిసిపి ఎల్ సి నాయక్ వైరా ఏసిపి సత్యనారాయణ కోరారు. ఆదివారం మధిర సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కరోనా నియంత్రణలో భాగంగా లాక్డౌన్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం జరుగుతుందని ఇందుకు ప్రజలు సహకరించాలని వారు సూచించారు. మధిర సర్కిల్ పరిధిలో అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ లు 24, అంతర్ పోస్టులు 5 ఏర్పాటు చేసి బందోబస్తును పటిష్ఠంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. లాక్డౌన్ నిబంధనల అమలకు ఖమ్మం డిసిపి అధికారి, వైరా ఏసిపి, మధిర సర్కిల్ సిఐ, నలుగురు ఎస్సైలు, నలుగురు ప్రొబేషనరీ ఎస్సైలు, పది మంది ఏఎస్ఐలు, 12 మంది హెడ్ కానిస్టేబుల్, ఖమ్మం హెడ్ కోటర్స్ నుండి 15 మంది అదనపు సిబ్బంది. సర్కిల్ పరిధిలో 50 మంది కానిస్టేబుల్స్ 20 మంది హెూమ్ గార్డ్స్ తో విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు కరోనా నియంత్రణను ఉల్లంగించి మాస్కులు లేకుండా తిరిగే 1177 మందిపై కేసు నమోదు, లాక్ డౌన్ సమయం ఒంటి గంట తర్వాత షాప్ లు తీసిన 1855 మందిపై కేసు నమోదు, అనవసరంగా లాక్ డౌన్ నిబంధనలు అతిక్రమించి బయటికి వచ్చిన 5 42 వాహనాలు సీజ్ చేసినట్లు వారు తెలిపారు. ఒంటి గంట తర్వాత గుంపులు గుంపులుగా సోషల్ డిస్టెన్స్ లేకుండా తిరిగే వారిపై 352 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆంధ్ర తెలంగాణ సరిహద్దు గ్రామాల్లో బెల్టు షాపులపై ఉ క్కుపాదం మోపిన ట్లు వారు తెలిపారు. అదేవిధంగా మధిర సర్కిల్ పరిధిలో 83 టెంట్ హౌస్ లకు నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు తాసిల్దార్ అనుమతిలేకుండా నిబంధనలు ఉల్లంఘించి వివాహాలకు, ఫంక్షన్లకు టెంట్ హౌస్ సామాన్ లు ఇస్తే అట్టి వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని కరోనా నియంత్రణకు చేపడుతున్న లాక్డౌన్ చర్యలకు ప్రజలు సహకరించాలని అధికారులు సూచించారు. ఈ విలేఖర్ల సమావేశంలో మధిర సిఐ మురళి, టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ రూరల్ఎస్ ఐ రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## కరోనా పేషెంట్లకు గుజ్జు వారు భోజన ఏర్పాట్లు



మధిర జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణాపురం గ్రామంలో కరోనా సెంటర్ నందు ఉ న్న కరోనా పేషెంట్ లకు ఆదివారం గుజ్జు వారి కుటుంబాల తరపున నాన్ వెజ్ తో భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మధిర రూరల్ ఎస్సై రమేష్ కుమార్,బుర్రి బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం గుజ్జు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుజ్జు భాస్కర్ ,భాగ్యరాజు ప్రవీణ్ విక్రమ్, గాంధీ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఆర్థిక సహాయం



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కలిమేర సుదర్శన్ రేణుక కుమార్తె వివాహానికి చేయుతగా ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో 10 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బొడిగె లింగస్వామి,బ్రహ్మయ్య, ఆశయ్య,కిరణ్,అరుణ్, మహేష్,పెంటయ్య, నవీన్,ప్రదీప్,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహానికి చేయూత డిసిసి అధ్యక్షులు కుంభం



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల కేంద్రంలో మొగిలి శ్రీను వనిత దంపతుల రెండో కుమార్తె వివాహానికి యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నూతన దంపతులను ఆశీర్వదించి వారికి 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుందారపు యశోద కొమురయ్య,వార్డ్ మెంబర్ యాదగిరి గౌడ్,నాయకులు బత్తిని పాండు,రాచమల్ల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందజేత



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన బర్ల అక్కయ్య కి శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉందని వారి కుటుంబ సభ్యులు మండల బీజేపీ నాయకులను సంప్రదించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న కార్యకర్తలు ఆపదలో ఉన్న వారిని అదుకునెందుకు కృషి చేస్తున్న మన ప్రియతమ బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి సేవ కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండలానికి ఆక్సిజన్ కన్సంట్రేటర్ కుటుంబ సభ్యులకు ఆదివారం బచ్చు శ్రీనివాస్ బోళ్ల సుదర్శన్ లు అందజేయడం జరిగింది.

# జర్నలిస్టులకు నిత్యవసర సరుకులు పంపిణీ



బాలపూర్,జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులను కరోనా ఫ్రంట్ లైన్ వారియర్స్ గుర్తించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. మీర్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కరోనా మహమ్మారి కష్టకాలంలో సైతం ప్రజల కష్టాలను ప్రభుత్వం కు చేరవేసి, వారి సమస్యలకు పరిష్కారం చూపుతూ, అనుక్షణం ప్రజలతో మమేకమై పోరాడుతున్న కలం వీరులకు నాణ్యమైన నిత్యావసరాల సరుకులను కాంగ్రెస్ పార్టీ నాయకులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పోరేషన్ పరిధిలోని మీడియా సోదరులకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా 25%ఖస్త్ర% బియ్యం, కంది పప్పు, మంచి నూనె, గోధుమ పిండి వగైరా అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..... పాత్రికేయులు ఆనాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో పాత్రికేయులు ముందు వరుసలో ఉన్నారని అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చాక జర్నలిస్టులకు ఇండ్లు ఇస్తామని, ఆరోగ్య భద్రత కార్డు ఇస్తాం చెప్పిన టిఆర్ఎస్ ప్రభుత్వం వారిని మోసం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్ట లను కరోనా ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించి, వారికి నెలకు ప్రత్యేక నగదు, నిత్యావసర సరుకులు అందించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి టిఆర్ఎస్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దన్ని మహేష్, కాంటెస్ట్ కార్పోరేటర్స్ బాలక్రిష్ణ, స్వామి నాయక్, మాల్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, పెద్దవూర సైదులు, చిలకరాజు సాయి జగదీష్, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.







## ఇద్దరు రేంజ్ ఆఫీసర్స్,ఓ సెక్షన్ ఆఫీసర్ సస్పెన్షన్

జన్నారం,జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి: కవ్వాల పులుల అభయారణ్యం లోని ఇద్దరు రేంజ్ ఆఫీసర్లను, ఓ సెక్షన్ ఆఫీసర్ ను నిర్మల్ ఎఫ్.డి.పి.టి వినోద్ కుమార్ సస్పెండ్ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, కలప అక్రమ రవాణా, ఓ మహిళ బీట్ ఆఫీసర్ వ్యవహారం, తదితర అభియోగాల మేరకు వారిపై వేటు వేసినట్లు సమాచారం. జన్నారం రేంజ్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, గతంలో ఇక్కడ పనిచేసి,ప్రస్తుతం దిమ్మ దుర్తి లో పనిచేస్తున్న రేంజ్ ఆఫీసర్ కల్పనాదేవి ని, చింతగూడ సెక్షన్ ఆఫీసర్ నహేదా పర్వీన్ లను సస్పెండ్ చేశారు. ఈమేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు వచ్చినట్లు స్థానిక ఎఫ్.డి.ఓ మాధవరావు తెలిపారు. సస్పెన్షన్ ఉత్తర్వులను వారికి పంపినట్లు ఆయన పేర్కొన్నారు.

## సుశీల హాస్పిటల్ ను ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే



మహబూబాద్ జిల్లా, జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి:దంతాలపల్లి మండల కేంద్రంలోని సుశీల హాస్పిటల్ ను ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గారు మరియు డోర్నకల్ యువనేత డియస్ రవిచంద్ర గారు , రెడ్యానాయక్ గారు మాట్లాడుతూ కరోన విజృంభిస్తున్నా సమయంలో పెదప్రజలకు అందుబాటులో దంతాలపల్లి మండల కేంద్రంలో హాస్పటల్ ఏర్పాటు చేయడం మంచితరుణంగా భావిస్తూ ఇంతకు ముందు మండల ప్రజలు ఏమైనా అనారోగ్య సమస్య ఉంటే తొర్రురు అయిన గాని వరంగల్ అయిన ఖమ్మం అయిన వెళ్లేవారు ఇప్పుడు మండల ప్రజలకు అందుబాటులో హాస్పటల్ ఏర్పాటు చేయడం అనేది మంచి తరుణంగా భావిస్తూ మంచి చెడులు గమనిస్తూ ఉన్నవారిని ,పేదవారిని చూసుకుంటూ వైద్యం అందించాలని కోరుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ నిర్వాహకులు కేశవ్, టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,జెడ్పీ వైస్ చైర్మన్ నూక వెంకటేశ్వర రెడ్డి, పీ ఏ సీ యస్ చైర్మన్ సంపేట రాము, మండలపార్టీ అధ్యక్షుడు ధర్మారాపు వేణు,రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి ,తహసిల్దార్ అబిద్ మహమ్మద్ అలీ,సర్పంచులు , ఎం పీ టీ సీ లు , టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎల్లంకీ లక్ష్మీనారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం



మహబూబాబాద్,జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి:ఇటీవల కరోనా మహమ్మరి బారిన పడి మరణించిన సిపిఐ సీనియర్ నాయకులు, మంగలి సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు ఎల్లంకి లక్ష్మీనారాయణ కుటుంబానికి చైతన్య నాయీబ్రాహ్మణ కో - అపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని వితరణగా అందజేశారు. ఆదివారం నాడు చైతన్య నాయీబ్రాహ్మణ కో - అపరేటివ్ సొసైటీ (సి ఎన్ ఎస్) అధ్యక్షులు జంపాల శ్రీను నాయకత్వంలో మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని రాంపురం గ్రామంలోని లక్ష్మీనారాయణ కుటుంబాన్ని సందర్శించి పరమార్శించారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన ఆయన కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగలి సంక్షేమ సంఘం గార్ల మండల అధ్యక్షుడు జంపాల సతీష్, ఆ సంఘం లీగల్ అడ్వైజర్ జంపాల విశ్వ, మంగలి సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు జంపాల వెంకన్న, సురభి శ్రీను, సురభి వెంకటేష్ , దూదిపాల రఘురామ్, మేడిపల్లి సతీష్ , మేడిపల్లి శ్యామ్ ,జంపాల కార్తీక్ , ఎల్లంకి సంపత్ కుమార్ , పాల్గొని ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పీ ఏ సీ యస్ అఫిస్ ను సందర్శించిన దోర్నాకల్ శాసనసభ్యులు డీ యస్ రెడ్యానాయక్



మహబూబాద్, దంతాలపల్లి మండలం, జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి:దంతాలపల్లి మండల కేంద్రంలోని పీ ఏ సీ యస్ అఫిస్ ను సందర్శించిన దోర్నాకల్ నియోజవర్గ శాసనసభ్యులు డీ యస్ రెడ్యానాయక్ రైస్ మిల్లర్ అసోసోయేషన్ జిల్లా అధ్యక్షులు డీ యస్ రవిచంద్ర గారు, మొదటి సారి ఆఫీస్ కు వచ్చిన రెడ్యానాయక్ గారిని చైర్మెన్ సంపేట రాము గారు శాలువతో సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల తో పోల్చితే వారిధాన్యం పండించడం లో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానము లో ఉందని అన్నారు. మరో మూడు ,నాలుగు రోజుల్లో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ఒక్క గింజ లేకుండా ప్రభుత్వం మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది అని అన్నారు,ఈ ప్రభుత్వం రైతుల పక్షాన ఉందని 24 గంటల కరెంటు ఇస్తుందని,రైతు బంధు కింద పెట్టుబడికి రైతులకు ఇస్తుందని,రైతు భీమా ఇస్తుందని రైతుకు సకాలంలో ఎరువులు,విత్తనాలు ఇస్తున్నామని అంతేకాక పండించిన పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, పీ ఏ సీ యస్ చైర్మెన్ సంపేట రాము,మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు , రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి,తహశీల్దార్ అబిద్ మహ్మద్ అలీ, మండల నాయకులు సర్పంచులు, యం పీ టీ సీ లు తదితరులు పాల్గొన్నారు.

### జమ్మూ కశ్మీర్ విషయంలో...

# మరో కీలక నిర్ణయం!

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఇప్పటి వరకూ దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. 2018 లో మెహబూబా ముఫ్తీతో తెగదెంపులు చేసుకున్న తర్వాత కేంద్రం అక్కడ రాష్ట్రపతి పాలన విధించింది. అప్పటి నుంచి అక్కడ రాజకీయ కార్యకలాపాలు స్తంభించాయి. ఆ తర్వాత 2019 లో 370 ఆర్టికల్‌ను కేంద్రం రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించింది. అయితే 2019 సాధారణ ఎన్నికలతో కలిపే జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని కేంద్రం తలపోసింది. అయితే అక్కడి స్థానిక పరిస్థితులు, భద్రతా పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం... వెనకడుగు వేసింది. ప్రస్తుతం కేంద్రం జమ్మూ కశ్మీర్ విషయంలోమళ్లీ యాక్టివ్ అయ్యింది. రాష్ట్రహోదాను కల్పించడం, ఎన్నికలను నిర్వహించడం అన్న రెండు అంశాలపై ముందుకు సాగాలని, ఈ విషయంలో అన్ని పార్టీలతోనూ సంప్రదింపులకు తెర తీయాలని కేంద్రం ి సైడ్ అయ్యింది.

## సొంత జాగాల్లోనే డబుల్ బెడ్ రూం ఇండ్లు :హరీశ్ రావు

(మొదటి పేజీ తరువాయి)

సూర్యుడిపై ఉమ్మి నట్టే ఉంటుందన్నారు. అభివృద్ధి ప్రధాత సీఎం కేసీఆర్ వెంటే ప్రజలంతా ఉంటారు. ఆయన అడుగు జాడల్లో మేమందరం నడుస్తామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలోఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి. వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఖాతాల్లోకి రైతుబంధు నిధులు..

(మొదటి పేజీ తరువాయి)

ఇతర వివరాలు పరిశీలించి రైతుబంధు పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. మొదటిసారి అర్హులైన రైతులు స్థానిక ఏఈఓలు, ఏఓలను కలిసి పట్టాదార్ పాసు పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలతో కూడిన నకలు అందించాలని తెలిపారు. బ్యాంకుల విలీనంతో ఐఎఫ్ఎస్ సీ కోడ్ లు మారిన ఖాతాదారులు ఆందోళన చెందవద్దన్నారు. ఏమైన అనుమానాలుంటే స్థానిక వ్యవసాయాధికారులు నివృత్తి చేస్తారని సూచించారు.



# నేడే బీజేపీలోకి ఈటల..

హైదరాబాద్, జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి: ఆదివారం సాయంత్రం బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఢిల్లీకి బయలుదేరారు. సోమవారం మాజీమంత్రి ఈటల రాజేందర్, బీజేపీ నేతలు లక్ష్మణ్, డీకే అరుణ, రళీధర్‌రావు, బాపురావు, వివేక్ కలిసి ఢిల్లీకి వెళ్లనున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. మరికొన్ని గంటల్లోనే ఆయన బీజేపీలో చేరబోతున్నారు. సోమవారం ఉదయం 11.30 గంటలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడుజేపీ నడ్డా సమక్షంలో కాషాయ కండువా కప్పుకోనున్నారు. ఇందుకోసం ఢిల్లీ వెళ్లనున్నారు. ఈటలతో పాటు మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, కరీంనగర్ జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమ తదితరులు కూడా బీజేపీలో చేరనున్నారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఢిల్లీకి బయలుదేరారు. సోమవారం మాజీమంత్రి ఈటల రాజేందర్, బీజేపీ నేతలు లక్ష్మణ్, డీకే అరుణ, రళీధర్‌రావు, బాపురావు, వివేక్ కలిసి ఢిల్లీకి వెళ్లనున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు సాద కేశవరెడ్డి కూడా బీజేపీలో చేరేందుకు నిర్ణయించుకున్నట్టు తెలిసింది. ఈటల రాజేందర్‌తోపాటు ఈనెల 14న బీజేపీలో చేరడానికి కేశవరెడ్డి సన్నద్ధమయ్యారని సమాచారం. ఈటల రాజేందర్ సతీమణి జమునకి బంధువు కూడా కావడంతో మొదటి నుంచీ ఈటల కుటుంబంతో కేశవరెడ్డికి సత్సంబంధాలు ఉన్నాయి. భూ కబ్జా చేశారంటూ ఈటల రాజేందర్‌పై ఆరోపణలు రావడంతో ఆయనపై తెలంగాణ ప్రభుత్వం వేటు వేసిన సంగతి తెలిసిందే. దీంతో పార్టీ అదిష్ఠానంపై కోపంతో టీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పారు. ఆ తర్వాత ఈటల భవిష్యత్తు కార్యాచరణపై అనేక ఊహాగానాలు వచ్చాయి. సొంతంగా పార్టీ పెడతారనే ప్రచారం సాగింది. అయితే వీటన్నిటినీ తోసిపుచ్చి ఈటల బీజేపీలో చేరుతున్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 14, జూన్ 2021


## తీవ్ర సంక్షోభంలో చేనేత రంగం

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా సహకార సంఘాలలో పని చేస్తున్న చేనేత కార్మికులకు పుర్తి కాలం పని దొరకకపోవటంతో నెలకు రూ.6 వేల నుండి రూ.9 వేల వరకు వేతనం కోల్పోతున్నారు. ప్రైవేటు రంగం లోని చేనేత కార్మికులది కూడా ఇదే పరిస్థితి. ఇక షెడ్డు చేనేత కార్మికుల పరిస్థితి దీనాతిదీనంగా ఉన్నది. ప్రభుత్వం నుండి రూ.24,000 సహాయం అందకపోవడం, పూర్తి కాలం పని దొరకక పోవడం వల్ల అర్ధాకలితో పస్తులతో, గడపవలసిన దుస్థితి ఏర్పడింది. చేనేత రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రైవేటు రంగం లోని చేనేత కార్మికులకు పూర్తి కాలం పని దొరకడం లేదు. ప్రైవేటు రంగంలో వస్త్ర నిల్వలు పేరుకుపోయాయి. చేనేతకు రిజర్వు చేసిన రకాలను పవర్ మగ్గాల రంగంలో భారీ స్థాయిలో ఉత్పత్తి చేస్తున్నారు. కరోనా నేపథ్యంలో గత సంవత్సర కాలంలో లాక్‌డౌన్ కారణంగా వస్త్ర వ్యాపారం బాగా తగ్గింది. ఈ పరిస్థితులలో పవర్ మగ్గాల రంగంలో తయారైన వస్త్రాలు అతి తక్కువ ధరలకు యథేచ్ఛగా మార్కెట్‌లోకి రావడంతో చేనేత పరిశ్రమ పరిస్థితి మరింత దిగజారింది. గత రెండు సంవత్సరాల కాలంలో నిత్యవసర సరుకుల ధరలు 50 శాతం పైగా పెరిగాయి. ఈ పరిస్థితులలో వస్త్ర మార్కెట్ సంక్షోభ స్థితిని ఆసరా చేసుకుని మాస్టర్ వీవర్లు చేనేత కార్మికుల వేతనాలను తగ్గిస్తున్నారు. పూర్తిగా పని దొరకక తగ్గిన వేతనాలతో చేనేత కార్మికులు పస్తులతో గడుపుతున్నారు. ఇదిలా ఉండగా చేనేత సహకార రంగం మూతపడే స్థితికి చేరింది. మూడు సంవత్సరాలుగా చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు విడుదల చేయకపోవడంతో అవి నిధుల కొరతతో సతమతమవుతున్నాయి. దాంతో సభ్య చేనేత కార్మికులకు సగం పని మాత్రమే కల్పిస్తున్నాయి. ఉదాహరణకు ప్రతి చేనేత కార్మికుడు నెలకు 5 పడుగులు నేత నేస్తాడు. కాగా గత ఐదు నెలలుగా సభ్యులకు 2 లేక 3 పడుగుల వరకు మాత్రమే పని కల్పిస్తున్నారు. ఈ పరిస్థితులలో సహకార సంఘాలలోని చేనేత కార్మికులు సైతం పస్తులతో గడపవలసిన దుస్థితి ఏర్పడింది. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి చేనేత సహకార సంఘాలకు రావలసిన నూలు సబ్సిడి, రిబేటు బకాయిలు, చేనేత కార్మికులకు రావలసిన త్రిఫ్ట్ ఫండ్ కాంట్రిబ్యూషన్‌ను ప్రభుత్వం విడుదల చేయలేదు. ప్రభుత్వం ఇస్తానని చెప్పిన 40 శాతం నూలు సబ్సిడీలో 30 శాతం చేనేత కార్మికులకు అందించాల్సి ఉంది. దీనివల్ల ప్రతి చేనేత కార్మికునికి సంవత్సరానికి కనీసం రూ. 25,000 అందుతుంది. ఈ మూడు సంవత్సరాల కాలంలో ఈ మొత్తం చేనేత కార్మికులకు అందలేదు. రిబేటు బకాయి విడుదల చేస్తే సహకార సంఘాలకు అప్పుపై వడ్డీ భారం తగ్గి సంఘాలు లాభాల బాటలో నడిచేవి. ఆ లాభాలను కూడా చేనేత కార్మికులకు చేసిన పని దామాషాలో పంపిణీ చేసేవారు. గత రెండు సంవత్సరాలుగా ఈ పరిస్థితి లేదు. మొత్తంగా నాబార్డు నుండి చేనేత సహకార సంఘాలకు ఇచ్చిన రుణాల మొత్తంతో సమానంగా ప్రభుత్వం నుండి సహకార సంఘాలకు రావలసిన నూలు సబ్సిడీ, రిబేటు బకాయిల రూపంలో అందవలసి ఉంది. ప్రభుత్వం ఈ నిధులన్నిటిని విడుదల చేస్తే చేనేత సంఘాలు చేనేత కార్మికులకు పూర్తి కాలం పని ఇవ్వగలుగుతాయి. సంఘాలపై వడ్డీ భారం తగ్గుతుంది. తద్వారా సంఘాలకు లాభాలు సమకూరి అందులో చేనేత కార్మికులకు వాటా అందుతుంది. ఈ విధంగా సహకార సంఘం లోని చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ. 50,000 నుండి రూ. 70,000 వరకు ఆదాయం లభించేది. ఈ నిధుల విడుదలను ప్రభుత్వం ఆపేసి చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.24,000 ఇచ్చి చేతులు దులుపుకుంటోంది. మరో పక్క అత్యల్ప వేతనాలు పొందుతున్న షెడ్డు చేనేత కార్మికులకు ఈ రూ.24000 సహాయం కూడా అందించడం లేదు. సహకార సంఘాల దగ్గర కోట్లాది రూపాయల విలువైన వస్త్ర నిల్వలు పేరుకుపోయాయి. వాస్తవానికి సహకార సంఘాల ఉత్పత్తులన్నిటినీ ఆప్కో ద్వారా కొనుగోలు చేయించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. గత రెండు సంవత్సరాల కాలంలో ఆప్కో కొద్దిపాటి వస్త్రాలను మాత్రమే కొనుగోలు చేసింది. రిబేటు లేకపోవడంతో సంఘాలు బయట మార్కెట్‌లో వస్త్ర నిల్వలను అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విధంగా చేనేత సహకార రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. చేనేత మంత్రివర్యులను పలుమార్లు కలిసి ఈ విషయాలను విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. గతంలోనూ ఇదే పరిస్థితి. 1995 నుండి 2004 వరకు రాష్ట్రాన్ని పరిపాలించిన చంద్రబాబు ప్రభుత్వం 9 సంవత్సరాల పాటు రిబేటు బకాయిలు, నూలు సబ్సిడీ, త్రిఫ్ట్ ఫండ్ కాంట్రిబ్యూషన్ నిలిపివేసింది. 2004 సంవత్సరంలో వై.ఎస్. రాజశేఖర రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే సి.పి.ఎమ్ పొలిట్‌బ్యూరో సభ్యులు కొరటాల సత్యనారాయణ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నాయకులు ఆయనను కలిసి పరిస్థితిని వివరించారు. తెలుగుదేశం పాలనలో 70 శాతం సహకార సంఘాలు మూతపడిన విషయాన్ని, ఆప్కో సంస్థ దీన స్థితికి చేరిన విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి అప్పటి ఆర్థికమంత్రి కె.రోశయ్య అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికసంఘం ఇచ్చిన మెమోరాండం ప్రాతిపదికన విచారణ చేసి పరిష్కార మార్గం సూచించాల్సిందిగా ఆదేశించారు.

రోశయ్య కమిటీ సిఫార్సులను పరిశీలించిన ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర రెడ్డి...సహకార సంఘాలకు రావలసిన నూలు సబ్సిడీకి రిబేటు బకాయిలు, చేనేత కార్మికులకు రావలసిన త్రిఫ్ట్‌ఫండ్ బకాయిలు వెంటనే విడుదల చేయించారు. అదే సమయంలో రూ. 50 కోట్ల ఆర్థిక సహాయం అందించి ప్రాథమిక సంఘాల వద్ద పేరుకుపోయిన వస్త్ర నిల్వలను కొనుగోలు చేయించారు. తద్వారా చేనేత సహకార సంఘాలను పునరుద్ధరించి చేనేత కార్మికులకు పూర్తి పని కల్పించడానికి తోడ్పడ్డారు. రాజన్న బాటలో పాలన సాగిస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేనేత రంగాన్ని ఆదుకునేలా చర్యలు చేపట్టాలని చేనేత కార్మికులు కోరుకుంటున్నారు. చేనేత కార్మికులు తమ వృత్తి ద్వారా పొందుతున్న ఆదాయాలు కుటుంబ నిర్వహణకు సరిపోని పరిస్థితులలో ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న రూ.24000 కొంత వెసులుబాటు కల్పిస్తుంది. అయితే ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా సహకార సంఘాలలో పని చేస్తున్న చేనేత కార్మికులకు పుర్తి కాలం పని దొరకకపోవటంతో నెలకు రూ.6 వేల నుండి రూ.9 వేల వరకు వేతనం కోల్పోతున్నారు. ప్రైవేటు రంగం లోని చేనేత కార్మికులది కూడా ఇదే పరిస్థితి. ఇక షెడ్డు చేనేత కార్మికుల పరిస్థితి దీనాతిదీనంగా ఉన్నది. ప్రభుత్వం నుండి రూ.24,000 సహాయం అందకపోవడం, పూర్తి కాలం పని దొరకక పోవడం వల్ల అర్ధాకలితో, పస్తులతో గడపవలసిన దుస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితులలో సహకార సంఘాలకు రావలసిన బకాయిలన్నిటిని వెంటనే విడుదల చేయాలని చేనేత కార్మికులు కోరుతున్నారు. సహకార సంఘాల వద్ద పేరుకుపోయిన వస్త్ర నిల్వలను ప్రభుత్వం ఆప్కో ద్వారా కొనుగోలు చేయించి వెంటనే సొమ్ము చెల్లించాలని కోరుతున్నారు. షెడ్డు కార్మికులందరికి రూ. 24,000 సహాయాన్ని అందించాలని కోరుతున్నారు. 2008లో ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి నాటి నిత్యవసర సరుకుల ధరల ప్రాతిపదికన చేనేత కార్మికుల వేతనాలు పెంపు చేయించారు. ఈ 13 సంవత్సరాల కాలంలో నిత్యవసర సరుకుల ధరలు 70 శాతం వరకు పెరిగాయి. ఈ పరిస్థితిలో చేనేత కార్మికుల వేతనాలను నేటి ధరల ప్రాతిపదికన పెంచి అమలు చేయించాల్సిందిగా చేనేత కార్మికులు కోరుకుంటున్నారు.

## ఈ నిరంకుశ అధికార కేంద్రీకరణపై పోరాడాలి

మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఫెడరలిజంపై, రాష్ట్రాల హక్కులపై దాడులు మొదలయ్యాయి. మొదటగా 370వ అధికరణను రద్దు చేయడం ద్వారా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఈ దాడి కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, సమాఖ్యవాదం లోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తూ వచ్చింది. దాడి ప్రధానంగా మూడు విధాలుగా వుంటోంది. అవి, సమాఖ్యవాదానికి సంబంధించిన రాజ్యాంగ సూత్రాలు, సమాఖ్య వాదంలోని ఆర్థిక కోణాలు, కేంద్ర–రాష్ట్ర సంబంధాల రాజకీయ పునాది పైన వుంటోంది. ఫెడరల్ వ్యవస్థపై, రాష్ట్రాల హక్కులను ఉల్లంఘించడంపై ఏదో ఒక రకంగా దాడి చేయకుండా రోజు గడవడం లేదు.ఒక రోజు, కేంద్రం ఏకపక్షంగా వ్యాక్సిన్ విధానాన్ని ప్రకటించింది. ఈ విధానం ప్రకారం రాష్ట్రాలే వ్యాక్సిన్లను సమకూర్చుకోవాలి. వాటికయ్యే ఆర్థిక భారాన్ని భరించాలి. మరో రోజు, పశ్చిమ బెంగాల్ చీఫ్ సెక్రటరీని ఆయన పదవీ విరమణ రోజునే ఢిల్లీకి వచ్చి రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఇంకోసారి, ఇళ్ళ వద్దకే రేషన్‌ను అందించేందుకు ఢిల్లీ ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కేంద్రం రంగంలోకి దిగింది. మరో సందర్భంలో, గ్రామీణాభివృద్ధి నిధుల కింద పంజాబ్ ప్రభుత్వానికి చెల్లించాల్సిన వందల కోట్ల రూపాయల చెల్లింపులను కేంద్రం నిలిపివేసింది. వ్యవసాయ చట్టాల పట్ల వ్యతిరేకత వ్యక్తం చేసినందుకు ప్రతీకారం ఇది. కరోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించేందుకై రాష్ట్ర ప్రభుత్వాలను పక్కకు నెట్టి 19 రాష్ట్రాల జిల్లా మేజిస్ట్రేట్లతో ప్రధాని రెండుసార్లు సమావేశాలు నిర్వహించారు. ప్రధాని మోడీకి ఏ మాత్రమూ తగ్గని రీతిలో, కేంద్ర విద్యాశాఖ మంత్రి కూడా రాష్ట్రాల విద్యా మంత్రుల భాగస్వామ్యం లేకుండానే నూతన విద్యా విధానం అమలుపై రాష్ట్రాల విద్యాశాఖ కార్యదర్శులతో సమావేశమయ్యారు.

ఇలా చెప్పుకుంటూ పోతే ఈ జాబితాకు అంతం వుండదు. రాజ్యాంగబద్ధమైన కేంద్ర–రాష్ట్ర సంబంధాలను ఉల్లంఘించడమైనా కావచ్చు. లేదా రాష్ట్రాల ఆర్థిక వనరులను దోపిడీ చేయడమైనా కావచ్చు. లేదా రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయాల్లో గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్ల రాజకీయ జోక్యమైనా కావచ్చు.

ఇవేమీ అప్పుడప్పుడూ జరిగే సందర్భాలు లేదా ఉల్లంఘనలు కాదు. రాజ్యాంగంలోని సమాఖ్య నిబంధనలపై పద్ధతి ప్రకారం జరుగుతున్న దాడి ఇది. నిరంకుశ అధికార కేంద్రీకరణతో రాష్ట్రాల హక్కులను కాలరాయడమే. కరోనా మహమ్మారి తలెత్తిన తర్వాత, విపత్తు నిర్వహణా చట్టం, అంటువ్యాధుల నివారణా చట్టం నిబంధనలు అమల్లోకి వచ్చిన తర్వాత ఈ తరహా దాడులు మరింత పెరిగాయి.

మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఫెడరలిజంపై, రాష్ట్రాల హక్కులపై దాడులు మొదలయ్యాయి. మొదటగా 370వ అధికరణను రద్దు చేయడం ద్వారా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఈ దాడి కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, సమాఖ్యవాదం లోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తూ వచ్చింది. దాడి ప్రధానంగా మూడు విధాలుగా వుంటోంది. అవి, సమాఖ్యవాదానికి సంబంధించిన రాజ్యాంగ సూత్రాలు, సమాఖ్య వాదంలోని ఆర్థిక కోణాలు, కేంద్ర–రాష్ట్ర సంబంధాల రాజకీయ పునాది పైన వుంటోంది.

రాష్ట్రాలకు సంబంధించిన అంశాలుగా రాజ్యాంగం పేర్కొన్నవాటిలో కేంద్రం జొరబడిన విధానం మూడు వ్యవసాయ చట్టాలను ఆమోదించిన తీరులో కనబడుతోంది. వ్యవసాయం, వ్యవసాయ మార్కెటింగ్ రాష్ట్రాల అంశాలైనప్పటికీ వాటిని ఉల్లంఘించింది. ఈ ఏడాది మార్చిలో ఆమోదించిన ఢిల్లీ–జాతీయ రాజధాని ప్రాంత (సవరణ) చట్టంలో కూడా మనం దీన్ని చూడవచ్చు. రాష్ట్రాల అధికారాలకు సంబంధించి రాజ్యాంగబద్ధమైన అమరికను తీవ్రంగా ఉల్లంఘించారు. లెఫ్టినెంట్ గవర్నర్‌ను 'ఢిల్లీ ప్రభుత్వం'గా ప్రకటించారు. రాష్ట్ర అసెంబ్లీ అధికారాలు, అధికార పరిధిని మరింతగా తగ్గించి వేశారు. విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో రాష్ట్రాల విధానపరమైన అంశాలను నిర్దేశించేందుకు కేంద్ర ప్రాయోజిత పథకాలను ఉపయోగించడం మరింత వేగంగా కొనసాగుతోంది.


రాష్ట్రాల ఆర్థిక పరిధులు మరింతగా కుదించివేయ బడుతున్నాయి. రాష్ట్రాలకు వున్న పన్నుల విధింపు అధికారాలను వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) వ్యవస్థ లాగేసుకుంది. వీటన్నింటికన్నా గత రెండేళ్ళలో, రాష్ట్రాలకు ఇవ్వాల్సిన జిఎస్‌టి బకాయిలను చెల్లించడానికి కేంద్రం తిరస్కరిస్తోంది. జిఎస్‌టి ఆదాయాలు పడిపోయినందున రాష్ట్రాలకు చట్టబద్ధంగా ఇవ్వాల్సిన నష్టపరిహార మొత్తాలే ఇవి. వీటిని ఇవ్వడం లేదు.

గత రెండు ఆర్థిక సంఘాలు...కేంద్రం ప్రవేశపెట్టిన అదనపు నిబంధనలపై పనిచేశాయి. ఇవి కేంద్రం, రాష్ట్రాల మధ్య రాజ్యాంగబద్ధంగా నిర్ణయించిన వనరుల విభజనకు వివిధ రకాల షరతులను అక్రమంగా జోడించాయి.

కరోనా మహమ్మారి ప్రబలిన నేపథ్యంలో, రాష్ట్రాల ఆర్థిక సంక్షోభం మరింత పెరిగిపోయింది. రుణాల పరిమితులను గణనీయంగా సడలించడానికి కేంద్రం తిరస్కరించింది. అదే సమయంలో ఆరోగ్య, జిఎస్‌టి నష్టపరిహార బకాయి మొత్తాలను, రాష్ట్రాలకు చెల్లించాల్సిన ఇతర బకాయిలను ఇవ్వడానికి తిరస్కరిస్తోంది. కరోనా కారణంగా సంభవించిన ఆర్థిక పర్యవసానాలను ఎదుర్కొనడానికి రాష్ట్రాలు అత్యవసరంగా సామాజిక భద్రతా చర్యలను చేపట్టాల్సి రావడం, పైగా ఆరోగ్య రంగంపై అదనపు వ్యయాన్ని భరించాల్సిన సమయంలోనే ఇది కూడా చోటు చేసుకుంది.

రాజకీయంగా, ప్రతిపక్షాల పాలనలో వున్న రాష్ట్రాల పట్ల కేంద్రం ఘర్షణాపూరిత వైఖరిని అనుసరిస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో జగదీప్ ధన్‌కర్ మాదిరిగా గవర్నర్లు కేంద్రం లోని పాలక పార్టీ వ్యక్తులుగా పనిచేస్తున్నారు. గవర్నర్లుగా పనిచేసే ఆర్‌ఎస్‌ఎస్ నేతలకు రాజ్యాంగబద్ధమైన గవర్నర్ల పాత్ర గురించి అస్సలు తెలియదు. కేవలం హిందూత్వ ఎజెండాను అమలు చేయడంపైనే వారి దృష్టంతా వుంటోంది.

ఇక కేంద్రపాలిత ప్రాంతాల పరిస్థితి మరింత అధ్వాన్నంగా వుంటోంది. పుదుచ్చేరికి కిరణ్ బేడి వంటి లెఫ్టినెంట్ గవర్నర్ వున్నపుడు, ఆమె ఒక వైస్రాయిలా వ్యవహరించారు. అక్కడి ప్రభుత్వంతో నిరంతరం ఘర్షణ పడేవారు. గత అసెంబ్లీ, కొత్త అసెంబ్లీ రెండింట్లో




ముగ్గురు ఎంఎల్‌ఎ లను లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేశారు. వారందరూ బిజెపి వారే. పైనుండి పార్టీని ఎలా నిర్మిస్తున్నారనడానికి ఇదే ఉదాహరణ. అధికారాల కేంద్రీకరణ తీవ్ర స్థాయికి చేరిందనడానికి లక్షద్వీప్ చక్కటి ఉదాహరణ. అక్కడ అడ్మినిస్ట్రేటర్‌గా వున్న బిజెపి వ్యక్తి పలు నియమ నిబంధనలను కొత్తగా ప్రకటించారు. వాటిని అమలు చేస్తే...లక్షద్వీప్ సామాజిక, సాంస్కృతిక నిర్మాణం మొత్తంగా నాశనమవుతుంది. మెజారిటీ పాలన దౌర్జన్యానికి అక్కడ వున్న ముస్లిం జనాభా గురికావాల్సి వస్తుంది.సమాఖ్యవాదంపై జరుగుతున్న ఈ దాడి...ఇటువంటి వ్యవస్థకు భిన్నమైన వైవిధ్యం, ప్రజాస్వామ్యం, లౌకికవాదంపై మొత్తంగా జరిగే దాడిలో భాగమే. అందువల్ల దీన్ని వ్యతిరేకించాల్సి వుంది. దీనిపై పోరాడాల్సి వుంది. బిజెపి యేతర పార్టీల పాలనలో వున్న రాష్ట్రాలు ఈ పోరాటంలో అగ్ర భాగాన నిలవాలి. ఇప్పటికే వినాశకర వ్యాక్సిన్ విధానం పట్ల ప్రతిపక్షాల పాలనలోని చాలా రాష్ట్రాలు తమ గళాన్ని వినిపించాయి. రాష్ట్రాలకు ఉచితంగా వ్యాక్సిన్లను అందించాలని, వాటిని సేకరించాల్సిన బాధ్యత కూడా కేంద్రానిదేనని డిమాండ్ చేస్తూ తమ వైఖరిని సమన్వయ పరుచుకున్నాయి. అందరూ ఉమ్మడిగా తీసుకున్న ఈ వైఖరితో మోడీ ప్రభుత్వం తన విధానాన్ని సవరించుకోవాల్సి వచ్చింది. జిఎస్‌టి నష్టపరిహారం విషయంలో కూడా, ప్రతిపక్షాల పాలనలోని రాష్ట్రాలు తమ వైఖరిని సమన్వయం చేసుకోవడానికి కొంత కాలంగా ప్రయత్నించాయి. కానీ, సమాఖ్యవాదం రక్షణ, రాష్ట్రాల హక్కులకు సంబంధించి ప్రతిపక్షాల పాలనలోని రాష్ట్రాల మధ్య మరింత సన్నిహితమైన సమన్వయం వుండాల్సిన అవసరం వుంది. ఇప్పటికీ, బిజెపి యేతర ప్రభుత్వాలు వున్న ఒడిషా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లు అరకొరగానే వ్యవహరిస్తున్నాయి. లేదా దృఢమైన వైఖరి తీసుకోవడానికి నిరాకరిస్తున్నాయి. ఈ మూడు ప్రభుత్వాలను నడుపుతున్న మూడు ప్రాంతీయ పార్టీలు ఒక విషయాన్ని గ్రహించాల్సి వుంది. సమాఖ్యవాదం అంతరించిపోవడం, రాష్ట్రాల హక్కులు దెబ్బతినడం వల్ల భవిష్యత్‌లో ఈ పార్టీల ప్రయోజనాలకే ముప్పు వాటిల్లుతుందని ఆయా పార్టీలు గ్రహించాలి. ఫెడరలిజం లేదా సమాఖ్యవాదం అవిభాజ్యమైనది. ఢిల్లీని ఒక పెద్ద మున్సిపాలిటీ స్థాయికి కుదిస్తూ చట్టాన్ని సవరించినపుడు... 370వ అధికరణ రద్దుకు మద్దతిచ్చిన ఆప్, అరవింద్ కేజ్రివాల్‌లు...తాము చేసిన తప్పులను గ్రహించి వుండాల్సింది. అలాగే, ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడానికి, రాష్ట్రాల అధికారాలపై దాడి చేయడానికి 356వ అధికరణను దారుణమైన రీతిలో ఉపయోగించిన కాంగ్రెస్ కూడా ఇప్పుడు తమ తప్పులను గ్రహించాల్సి వుంది. ప్రతిపక్షాల పాలన లోని రాష్ట్రాలే కాకుండా, మరింత విస్తృతమైన రీతిలో అన్ని ప్రతిపక్ష పార్టీలు ఒక తాటి పైకి వచ్చి సమాఖ్యవాదం రక్షణకు నడుం బిగించాలి. రాష్ట్రాల హక్కులను కాపాడుకోవడానికి చర్యలు తీసుకోవాలి. కేంద్రం, రాష్ట్రాల మధ్య సంబంధాలను పునర్నిర్మించాలి. కేంద్ర, రాష్ట్రాల సంబంధాలపై శ్రీనగర్‌లో జరిగిన సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని సమకాలీన పరిస్థితులకు తగినట్లుగా ఆధునీకరించి ఆ మేరకు వ్యవహరించాలి. నిరంకుశవాదానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యం కోసం జరిగే పోరాటంలో అంతర్భాగంగా సమాఖ్య సిద్ధాంతాలు, రాష్ట్రాల హక్కులకై పోరు వుండాలి.

# ప్రపంచ రక్త దాతల దినోత్సవం... రక్తదానం.. మహాదానం...

**3900 పైగా రక్తదాతలను సేకరించిన కటుకం గణేష్**
**రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ సామాజిక సేవకుడిగా అవార్డు....**
**యువకుల్లో రక్తదానంపై ఉన్న అపోహలను తొలిగించిన గణేష్**
**14 సంవత్సరాలుగా సేవలందిస్తున్న గణేష్..**

యువతలో రక్తదానంపై ఉన్న అపోహలను తొలిగించేందుకు చేసిన ప్రయత్నం ఫలించింది. ఇప్పటికి మరికొంత యువతలో ఇంకా అపోహలు తొలిగిపోలేవు. రక్తదాన ఆవశ్యకతను వివరించి రక్తదాతలను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రభుత్వ పక్షాన కూడా కార్యక్రమాలు నిర్వహించారు. గత 14 సంవత్సరాలలో నా విన్నపానికి స్పందించి సకాలంలో రక్తదానం చేసిన దాతలందరికి పేరు పేరున కృతజ్ఞతలు...

నా ఆలోచనకనుగుణంగా ముందడుగు వేసిన యువజనుల, స్వచంద సంస్థల సహాయ సహకారాలు మరువరానిది... కటుకం గణేష్....

ప్రాణాలు నిలిపేది రక్తదానం ప్రాణపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి పునర్జన్మ ప్రసాదించేది రక్తం... అందుకే రక్తదానాన్ని ప్రాణదానంతో సమానమంటారు ..

ప్రాణాలు పోసే శక్తి మనకు ఉందా

అంతా దైవదీనం..... అంటూ ఎవరైన ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని చూసి నిట్టూరిస్తాము. కానీ ఒక రకంగా ప్రాణంపోసే శక్తి వైద్యులకే కాదు మనకు కూడా ఉందనే విషయాన్ని విస్మరిస్తున్నాము .. రక్తదానంతో ఎందరికో జీవితాలను ఇవ్వగలరనీ, మరెందరికో పునర్జన్మను కల్పించే అవకాశం ఒక రక్తదాతకే ఉందనే విషయాన్ని యువతరం గుర్తించుకోవాలి. రక్తదానంపై నానాటికి యువతలో సరైన అవగాహన లేకపోవడం రక్తదానంపై భయానికి గురవడం ఇంకా ఉంది. కనుకనే ఇప్పటికి ఆపత్సమయాలలో సకాలంలో రక్తం అందక ఎందరో మృత్యువాతకు గురవుతున్నారు . రక్తనిధి కేంద్రాలలో సైతం రక్తం అందుబాటులో లేకపోవడంతో అత్యవసర శస్త్ర చికిత్సల సమయాలలో వైద్యులు సైతం శస్త్రచికిత్స చేసేందుకు నిరాకరిస్తున్నారు. మరి అంతటి మహోన్నత రక్తదానంపై యువతలో అవగాహన కల్పిస్తూ గత 14 సంవత్సరాలలో వేలాది మంది యువతతో రక్తదానం చేయించి రక్తదాన సందానకర్తగా ముందుకు సాగుతున్నాను.కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త కోరుట్ల సిటికేబుల్ రిపోర్టర్ కటుకం గణేష్ 2007 సంవత్సరంలో కోరుట్ల పట్టణంలో ప్రైవేట్ హాస్పిటల్ లో ప్రసవ సమయంలో మహిళకు సకాలంలో రక్తం అందక కొట్టుమిట్టాడుతున్నా తరుణంలో ప్రత్యక్షంగా అక్కడే ఉన్న కటుకం గణేష్ చలించి వెంటనే ఓ మిత్రునితో రక్తదానం చేయించి తల్లిబిడ్డల సుఖప్రసవానికి దోహద పడ్డాడు. ఇలాంటి అత్యవసర సందర్భాలలో రక్తదాతలు అందుబాటులో ఉంటే ఎవరి ప్రాణాలైన కాపాడవచ్చనే ఆయన ఆలోచనకు

లిబీజం పడింది ఇక్కడే !

తన ఆలోచనకనుగుణంగా ప్రణాళిక రూపొందించుకున్న గణేష్ పట్టణంలోని యువజన, స్వచ్ఛంధ సంస్థల సభ్యులను కలిసి రక్తదానంలో వారి భాగస్వామ్యతను తెలియపరచారు. గణేష్ ఆలోచనలకనుగుణంగా పట్టణంలోని యువజన సంఘాల సభ్యులు తమతమ రక్తనమూనా వివరాలను ఆయనకందించారు . రక్తనమూనాలు తెలియని వారికి ల్యాబ్ టెక్నిషియన్ అసోసియేషన్ సహకారంతో రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. ఇలా ఇప్పటికే వందలాది మంది రక్తనమూనా వివరాలను వారి ఫోన్ నంబర్లను సేకరించుకున్న గణేష్ . నాటినుండి నేటి వరకు ఎక్కడా రక్తదాతల విషయంలో వెనుకంజ వేయలేదు గణేష్ విన్నపాని కి స్పందించినా ఎందరో యువకులు రక్తదానంపై అవగాహన కల్పించుకుని స్వచ్ఛందంగా రక్తదానంపై తమ సుముఖతను తెలియపరుస్తూ తమ వివరాలను అందించారు. ఇంతే కాకుండా అత్యవసర శసచికిత్సల సమయంలో, ప్రసవాల ప్రాణదాతలయ్యారు. ఈ ఉద్యమం కోరుట్ల పట్టణానికి పరిమితం కాకుండా మెట్ పల్లి,జగిత్యాల, కరీంనగర్,ఆర్మూర్, హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు సైతం గణేష్ విన్నపంతో రక్తదానం చేసిన దాతలు కోకొల్లలు ....

ఇలా 2007 సంవత్సరంలో గణేష్ ప్రారంభించిన ఈ రక్తదాన ఉద్యమం గడిచిన 14 సంవత్సరాల కాల వ్యవధిలో పలు యువజన,స్వచ్ఛంద దాతల సహకారంతో సుమారు 3900 మందికి పైగా రక్తదానాలు పూర్తయ్యాయంటే ఈదొక అసాధారణ కార్యక్రమం అని అనుకొక తప్పదు. ఇంతట అసాధారణ కార్యక్రమాన్ని చేపట్టి రక్తదాన సంధానకర్తగా తన ఆశయాన్ని నెరవేర్చుకున్న గణేష్ సామాజిక దృక్పథానికి చిహ్నంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా 2015 సంవత్సరంలో అప్పటి ఆర్థిక శాఖమంత్రి , ఇప్పుడు ఉన్న వైద్య ఆరోగ్య శాఖ మాజీ మంత్రి వర్యులు ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉత్తమ సామాజిక సేవకుడు 2015 లో అవార్డును అందుకున్నారు, మరియు ప్రొ.జయశంకర్ స్మారక రాష్ట్ర స్థాయి పురస్కారం, కాళోజి పురస్కారం, గ్రామీణ కళాజ్యోతి జీవిత సాఫల్య పురస్కార అవార్డు,కోరుట్ల కు చెందిన ఈతరం యూత్ ద్వారా బెస్ట్ బ్లేడ్ మోటివేటర్ -2010 అవార్డు,జగిత్యాల కళాశ్రీ వారిచే రాష్ట్ర స్థాయి అవార్డ్,కోరుట్ల కు చెందిన శాంతి యూత్ ద్వారా సామాజిక సేవకుడిగా ఉగాది పురస్కారం, రక్తదానం పై విశేష కృషి చేస్తూ,యువత లో అవగాహన కల్పించినందుకు ఐ.బి యూత్ వారు సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి అవార్డ్ పురస్కారం,కేరళ హైస్కూల్ వారిచే జీవిత సాఫల్య పురస్కార అవార్డ్,మెట్ పల్లి స్నేహలయ యూత్ ద్వారా రక్తదాన అవార్డ్,జగిత్యాల జిల్లా యువజన సంఘాల సమితి ద్వారా రాష్ట్ర స్థాయి అవార్డ్,ఆహా పౌండేసన్ ద్వారా సినీనటుడు అర్. నర్సింహ మూర్తి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి అవార్డ్,కోరుట్ల ఒకినోహ మార్షల్ ద్వారా రాష్ట్ర స్థాయి అవార్డ్,




అంతేకాకుండా కోరుట్ల పట్టణంలోని రక్తదానంలో చేస్తున్న కృషిని గుర్తించి అతనికి మరెన్నో అవార్డ్ లు కటుకం గణేష్ కు అందించారు .ఇలా ఎన్నో..ఎన్నెన్నో .... అవార్డులను, పురస్కారాలను వివిద స్వచ్ఛంధ సంస్థల ద్వారా అందుకున్నారు. ఇంకా అదే ఉత్సాహంతో సేవారంగంలో ముందు నిలవడం నిజంగా గర్వకారణం. సాధించాలనే తాపత్రయం ఉంటే అద్భుతాలు సృష్టించగలం అనే నానుడికి తగినట్లు గణేష్ కార్యాచరణ వేలాదిమందికి ప్రాణాలు పోసిందంటే ఈ సందర్భంగా ఆయనను వ ం న స్ ా ్ర రి ్త గా అభినందించాల్సిందే...సామాజిక వేత్త, రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ మాట్లాడుతూ...ఒక మనిషికి అమ్మ జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తాడు,కాబట్టి ప్రతి యువత వయస్సు తో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన యువకుల నుండి 50 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరూ రక్తదానం చెయ్యచ్చు దీని దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి,మరో ప్రాణి ని కాపాడి మీ జీవిత ధ్యేయాన్ని సాధించాలని,నా విన్నపానికి స్పందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన, రక్తదాతలకు పాధాబివంధనం తెలియజేసారు.

# మనస్సుకు శరీరానికి దోహదపడే యోగా అభ్యాసం









ప్రాచీన అభ్యాసం అయిన యోగా, ప్రకృతి వైద్యం నేటి యాంత్రిక జీవనంలో ఎక్కువగా ప్రాచుర్యం పొందింది. చాలా మందికి, వారి అస్తవ్యస్తమైన మరియు బిజీ జీవితాల నుండి యోగా ఉపశమనాన్ని అందిస్తుంది. యోగాను అభ్యసించే కళ వ్యక్తి యొక్క మనస్సు, శరీరం మరియు ఆత్మను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది శాంతియుత శరీరం మరియు మనస్సును సాధించడానికి శారీరక మరియు మానసిక విభాగాలను కలిపిస్తుందిబీ ఇది మానసిక ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గించడానికి సహాయపడుతుంది. ఇది వశ్యత, కండరాల బలం మరియు శరీర స్వరాన్ని పెంచడంలో సహాయపడుతుంది. ఇది శ్వాసక్రియ, శక్తి మరియు శక్తిని మెరుగుపరుస్తుంది. యోగా సాధన కేవలం సాగదీసినట్లు అనిపించవచ్చు, కానీ ఇది మీ శరీరానికి మీరు అనుభూతి చెందడం, చూడటం మరియు కదిలే విధానం నుండి చాలా మార్పు చేయగలదు.యోగ ఆసనాలు బలం, వశ్యత, విశ్వాసాన్ని పెంచుతాయి. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల బరువు తగ్గడం, ఒత్తిడిని తగ్గించడం, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడం సహాయపడుతుంది. యోగా అనేక మానసిక మరియు శారీరక ప్రయోజనాలను అందిస్తుంది. యోగ అభ్యాసం వలన కలిగే ప్రయోజనాలు ఇటీవలి కాలంలో ఎక్కువగా విస్తరించి ఉన్నాయి.యోగా రకాలు యోగాలో చాలా రకాలు ఉన్నాయి. హతా (అనేక శైలుల కలయిక) అత్యంత ప్రాచుర్యం పొందిన శైలులలో ఒకటి. ఇది నిశ్చలమైన, ధ్యాన రూపం కంటే యోగా యొక్క శారీరక రకం. హతా యోగం ప్రాణాయామాలపై (శ్వాస-నియంత్రిత వ్యాయామాలు) దృష్టి పెడుతుంది . వీటి తరువాత వరుస ఆసనాలు (యోగా భంగిమలు) ఉంటాయి, ఇవి శవసనాతో (విశ్రాంతి కాలం) ముగుస్తాయి .యోగాభ్యాసం సమయంలో లక్ష్యం మిమ్మల్ని శారీరకంగా సవాలు చేయడమే, కాని అతిగా భావించకూడదు. మీ మనస్సు అంగీకరించి, ప్రశాంతంగా ఉన్నప్పుడు దృష్టి మీ శ్వాసపై ఉంటుంది.

మంచి శరీర ఆకృతి యోగా అంతర్గత అవగాహన పెంచుతుంది. ప్రస్తుత సమయంలో ఇది మీ శరీర సామర్థ్యాలపై మీ దృష్టిని కేంద్రీకరిస్తుంది. ఇది మనస్సు మరియు శరీరం యొక్క శ్వాస మరియు బలాన్ని అభివృద్ధి చేయడానికి సహాయపడుతుంది. ఇది శారీరక స్వరూపం గురించి కాదు.యోగా శాలల్లో సాధారణంగా అద్దాలు ఉండవు. ప్రజలు తమ అవగాహనను ఒక భంగిమ – లేదా వారి చుట్టుపక్కల వ్యక్తులు ఎలా చూస్తారనే దాని కంటే ఎక్కువ ఏకాగ్రత అవసరం . యోగా సాధన చేయని వ్యక్తుల కంటే యోగా సాధన చేసేవారికి వారి శరీరాల గురించి ఎక్కువ అవగాహన ఉంటుందని సర్వేలు చెపుతున్నాయి. యోగాసనాలు చేసెవారు ఎక్కువగా సంతృప్తి చెందారు మరియు వారి శరీరాలపై తక్కువ విమర్శలు చేశారు. ఈ కారణాల వల్ల, తినే రుగ్మతలు మరియు సానుకూల శరీర ఆకృతి మరియు ఆత్మగౌరవాన్ని ప్రోత్సహించే కార్యక్రమాల యోగా చికిత్సలో భాగమే.మైండ్‌ఫుల్‌గా మారడంమైండ్‌ఫుల్‌నెస్ అంటే మీరే తీర్పు చెప్పకుండా ప్రస్తుత క్షణంలో మీరు అనుభవిస్తున్న వాటిపై మీ దృష్టిని కేంద్రీకరించడం.యోగాను అభ్యసించడం ద్వారా, ఒక వ్యక్తి జీవితంలో ఇతర రంగాలలోనూ అవగాహన పెంచుతుందని తేలింది.పరిశోధకులు బుద్ధిపూర్వకంగా తినడం అనేది తినడానికి సంబంధించిన శారీరక మరియు భావోద్వేగ అనుభూతుల గురించి న్యాయరహిత అవగాహనగా అభివర్ణిస్తారు. ఈ ప్రవర్తనలను ఉపయోగించి బుద్ధిపూర్వకంగా తినడం కొలవడానికి వారు ఒక ప్రశ్నాపత్రాన్ని అభివృద్ధి చేశారు:

కడుపు నిండినప్పుడు కూడా తినడం (నిషేధించడం)

ఆహారం ఎలా కనిపిస్తుంది, రుచి మరియు వాసన ఎలా ఉంటుందో తెలుసుకోవడం.

ఆహారాన్ని చూడటం లేదా వాసన వంటి పర్యావరణ సూచనలకు ప్రతిస్పందనగా తినడం.

విచారంగా లేదా ఒత్తిడికి గురైనప్పుడు తినడం (భావోద్వేగ ఆహారం)

ఇతర విషయాల నుండి పరధ్యానంలో ఉన్నప్పుడు తినడంయోగాను అభ్యసించే వ్యక్తులు ఒక పద్ధతి ప్రకారం, ఎక్కువ బుద్ధిపూర్వకంగా తినేవారని పరిశోధకులు కనుగొన్నారు. రెండు సంవత్సరాల యోగాభ్యాసం మరియు వారానికి నిమిషాల నిమిషాల అభ్యాసం మెరుగైన బుద్ధిపూర్వక తినే స్కోర్‌లతో సంబంధం కలిగి ఉన్నాయి. యోగా ప్రాక్టీస్ చేయడం వల్ల మీ శరీరం ఎలా ఉంటుందో తెలుసుకోవటానికి సహాయపడుతుంది. మీరు ప్రతి ఆహార ముద్దను రుచి చూసేటప్పుడు, యోగా ద్వారా పెరిగిన అవగాహన భోజన సమయానికి తీసుకువెళుతుంది మరియు ఆహారం మీ నోటిలో వాసన, రుచి మరియు అనుభూతిని కలిగిస్తుందో అర్థమవుతుంది .బరువు తగ్గడం మరియు నిర్వహణకు బూస్ట్యోగా సాధన చేసేవారు మరియు బుద్ధిపూర్వకంగా తినేవారు వారి శరీరాన్ని ఆరోగ్యాంగా చూసుకుంటారు. వారు ఆకలి సూచనలు మరియు సంపూర్ణత్వ భావాలకు మరింత సున్నితంగా ఉండవచ్చు.వారానికి ఒకసారి కనీసం 30 నిమిషాలు యోగా సాధన చేసేవారు, మధ్య యుక్తవయస్సులో తక్కువ బరువు పెరిగేవారని పరిశోధకులు కనుగొన్నారు. అధిక బరువు ఉన్న వ్యక్తులు యోగ సాధనవలన బరువు కోల్పోయారు. మొత్తంమీద, యోగా సాధన చేయని వారితో పోలిస్తే యోగా సాధన చేసిన వారిలో తక్కువ బాడీ మాస్ సూచికలు (బిఎమ్ఐ) ఉన్నాయి. మనస్సుతో తినడం మంచి ఆహార అలవాట్లు మరియు ఆరోగ్య అలవాట్లతో మరింత సానుకూల సంబంధానికి దారితీస్తుంది.ఫిట్‌నెస్‌ను మెరుగుపరుస్తుందిమనస్సు మరియు శరీరంలో ఉద్రిక్తత మరియు ఆందోళనను తగ్గించే సామర్థ్యానికి యోగా ప్రసిద్ధి చెందింది. కానీ ఇది ఒక వ్యక్తి యొక్క వ్యాయామ సామర్థ్యంపై కూడా ప్రభావం చూపుతుంది.ఇంతకుముందు ఎన్నడూ యోగా చేయని వ్యక్తుల పై పరిశోధకులు అధ్యయనం చేశారు. మొత్తం 180 నిమిషాల పాటు వారానికి రెండుసార్లు యోగా సాధన చేసినవారు ఎనిమిది వారాల తరువాత, ఎక్కువ కండరాల బలం, స్థితప్రజ్ఞత , ఓర్పు, మరియు కార్డియో-రెస్పిరేటరీ ఫిట్‌నెస్ ఉంటుందిహృదయ ప్రయోజనాలుఅనేక చిన్న అధ్యయనాలు యోగా హృదయనాళ ప్రమాద కారకాలపై సానుకూల ప్రభావాన్ని చూపుతున్నాయని కనుగొన్నాయి: ఇది రక్తపోటు ఉన్నవారిలో రక్తపోటును తగ్గించటానికి సహాయపడింది. యోగా “బారోసెప్టర్ సున్నితత్వాన్ని” పునరుద్ధరించే అవకాశం ఉంది. ఇది రక్తపోటులో అసమతుల్యతను మరియు సమతుల్యతను కాపాడటానికి శరీరానికి సహాయపడుతుంది.ఆరోగ్యకరమైన రోగులతో పాటు తెలిసిన కొరోనరీ ఆర్టరీ వ్యాధి ఉన్న రోగులలో యోగాను మెరుగుపరచడం లిపిడ్ ప్రొఫైల్స్ అని మరొక అధ్యయనం కనుగొంది. ఇది ఇన్సులిన్ ఆధారపడని డయాబెటిస్ ఉన్నవారిలో అధిక రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించింది మరియు మందుల అవసరాన్ని తగ్గించింది. యోగా దాని హృదయ మరియు ఒత్తిడి తగ్గించే ప్రయోజనాల కారణంగా అనేక గుండె పునరావాస కేంద్రాలలో చేర్చబడింది.మీరు కొత్త వ్యాయామ కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు, మీ వైద్యుడిని లేక ఫిజియోథెరపిస్ట్ ని సంప్రదించండి .మాంద్యం, ఆర్థరైటిస్, కండరాల సమస్యలు, అల్జీమర్స్ , చర్మసమస్యలు, క్యాన్సర్, ఊపిరి తిత్తుల వ్యాధి గ్రస్తులకు యోగా సహాయపడుతుందా ? మనుగడను మెరుగు పరుస్తుందా ? అని ప్రకృతి వైద్యులు అధ్యయనం చేస్తున్నారు. మనిషి ఆనంద జీవితానికి, ప్రశాంతత మరియు మెరుగైన జీవన విధానం కలిగించడానికి యోగా సహాయపడుతుంది.

**డా. యం. మేఘన, బి.ఏ.ఎం.ఎస్, గుత్తి, అనంతపురం**

**యం. అఖిల మిత్ర, బి.ఎన్.వై.ఎస్, హైదరాబాదు**

# అంగవైకల్య రాజుకు దాతల సహకారంతో కిరాణాషాపు ఏర్పాటు




రాయికల్, జూన్ 13 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామంలో నిరుపేద ఆదివాసి కుటుంబానికి చెందిన పెద్రం రాజు కు రెండు కాళ్లు లేవు, 80 శాతం అంగవైకల్యంతో, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఎలాంటి ఉపాధి లేక కటిక పేదరికం లో ఇబ్బందులు పడుతున్న విషయం నిరుపేద, అంగవైక్య రాజు కు ఉపాధి కల్పించమని చింతకుంట సాయికుమార్ దృష్టికి తీసుకపోగా, , స్పందించిన కొందరు దాతలు, మరియు న్యాయ వాది చిలకమర్రి మదన్మోహన్, ఆర్థిక చేయూతతో రేకుల షెడ్డు, నిర్మించి, కిరాణా షాప్ కు సరిపడా సామానును కొనిచ్చి,రాజు చేత కిరాణం షాప్ ఏర్పాటు చేయగాదానిని దాతల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,స్వయంశక్తితో ఆర్థిక అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలు అవరోధించాలి, అనుకునే పేదలకు, ఆత్మస్థైర్యం నమ్మకం, ఉంటే అనేక రకాలుగా ప్రయత్నించి విజయం సాధించవచ్చు అని, ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగే ప్రతి ఒక్కరికి సమాజం చేయూత ఇస్తుందని మా వంతుగా రాజుకు షాప్ ఏర్పాటు చెయ్యగా దానిని ఆయన నిలుపుకొని, ఈ రంగంలో రాణించాలని కాంక్షిస్తానట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకమర్రి మదన్మోహన్, కడకుంట్ల జగదీశ్వర్,కోల శ్రీనివాస్,రాం రెడ్డి, ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి,ఎనగందులరమేష్,మహమ్మద్ రషీద్, గంట్యాల ప్రవీణ్,ఇమ్మడి విజయ్, వాసాల లక్ష్మి నారాయణ, మోహన్ రెడ్డి, పరచ శంకర్,బీర్ షాప్,తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్దే లక్ష్యంగా గ్రామంలో పెద్దలు, నాయకులు



మధిర జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ అభివృద్ధిలొ భాగంగా ఒకటో వార్డులో సుమారు 10 నుంచి 15 లక్షలు మున్సిపాలిటీ నిధుల నుంచి మంజూరు చేఇంచుకోని తమ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ లివార్డు కౌన్సిలర్ విజయమ్మలి గారు ఈ మధ్యనే ముఖ్య అధికారులతో సిసి రోడ్లు శంకుస్థాపన చేసుకొని రోడ్ల పనులు వార్డు కౌన్సిలర్ విజయమ్మ గారు తమ బృందంతో కలిసి ప్రతి రోజు దగ్గర ఉండి పరిశీలించడం జరుగుతుంది వార్డులోని పెద్దలు మరియు నాయకులు, యువత అందరూ ఒకటై పార్టీలకు ఆతీతంగా ఒకటో వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు ఈ విధంగా ఒకటో వార్డుని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న గ్రామ పెద్దలు దోర్నాల కృష్ణ గారు, వేల్పుల కొండ గారు, పగిడిపల్లి కాశి రావు గారు, మరియు మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకటరవిలి గారికి ఒకటో వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశార వార్డు ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వార్డ్ కౌన్సిలర్ పగిడిపల్లి విజయమ్మర్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్పందించిన విద్యుత్ అధికారులు



గుమ్మడిదల జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి: దోమడుగు గ్రామ పరిధిలో గత వారం రోజుల్లో రెండు పశువులు విద్యుదాఘాతానికి బలైన నేపథ్యంలో విద్యుత్ అధికారులు స్పందించారు. పొలాల వద్ద కిందకు వేలాడుతూ ఉండే విద్యుత్ తీగలు మార్చారు. అదే విధంగా గ్రామంలో విద్యుత్ స్తంభాలు వంగిన విరిగిన వాటిని గుర్తించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ విద్యుత్ అధికారులను కోరారు. స్పందించిన విద్యుత్ డీఈ, ఏఈ, వీలైనంత త్వరలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి ఇ విద్యుత్ తీగలు సవరిస్తారాని తెలిపారు. బాధిత రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రాజశేఖర్ అధికారులను కోరగా ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## శాసనమండలి చైర్మన్ భూపాల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రాపురం,జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి:శాసనమండలి చైర్మన్ భూపాల్ రెడ్డి సహాయ సహకారాలతో పటాన్చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మండలి ప్రొటెం చైర్మన్ గా ఎన్నికైన అనంతరం తొలిసారి తన స్వస్థలమైన రామచంద్రపురం పట్టణానికి విచ్చేసిన సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మూడు సార్లు శాసనమండలి సభ్యునిగా ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయాల్లో అజాతశత్రువు గా భూపాల్ రెడ్డి నిలిచారని ప్రశంసించారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేశారని కొనియాడారు. శాసనమండలి చైర్మన్ హోదాలో పటాన్చెరు నియోజకవర్గం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని చెరువు కట్ట పై గల మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మధిర టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ కు శానిటేషన్,మాస్కులు అందజేసిన కార్ డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్



మధిర జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి:నిత్యం ముందుండి ప్రజల కోసం పనిచేస్తున్న పోలీసులకు కార్ డ్రైవర్ల ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శానిటేషన్, మాస్క్ లను మధిర టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ కు అందజేశారు. అదేవిధంగా చెక్ పోస్టుల వద్ద గవర్నమెంట్ హాస్పిటల్ , వ్యాక్సిన్ సెంటర్ల వద్ద శానిటేషన్ మాస్క్ లను అందజేసినట్లు కార్ డ్రైవర్ల ఓనర్స్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారు ఓనర్ యూనియన్ నాయకులు నాగబాబు బాబురావు ఇక్బాల్ పవన్ అఫ్రోజ్ కిషోర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు



జగిత్యాల, జూన్ 13 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని మిని స్టేడియంలో పట్టణ ప్రగతి నిధులైన 12 లక్షలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మారుతి ప్రసాద్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్ కౌన్సిలర్లు కుసరి అనిల్ పిట్టా ధర్మరాజు ముస్కు నారాయణ రెడ్డి డిఈ లచ్చిరెడ్డి వకర్స్ అసోసియేషన్ మెంబెర్స్ నాయకులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల కేంద్రంలో ఇటీవల కరోనాతో మరణించిన సీనియర్ జర్నలిస్ట్ శానకొండ గిరిబాబు కుటుంబానికి తన మిత్రుడు పైళ్ల శ్రీనివాస్ రెడ్డి,వారి మిత్రబృందం ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిబాబు కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి వివరించగానే తాను నివాసం ఉంటున్న హైదరాబాద్,చందానగర్ లోని గిరిజా మార్వెల్ అపార్ట్మెంట్ వాసులతో పాటు తన సహోద్యోగులు ఎన్ ఆర్ ఐ మిత్రులు కూడా స్పందించారని ఆయన అన్నారు. తన సహచర మిత్రుల నుంచి సేకరించిన మొత్తాన్ని గిరిబాబు భార్య మాధవికి రూ. 2.15 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ మొత్తాన్ని ఇద్దరు పిల్లల పేరుమీద ఫిక్స్ డ్ డిపాజిట్ చేయాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ మొత్తం సేకరించడానికి సహకరించిన క్రాంతి పోత్నాక్,కొండూరు ఫణి (అమెరికా),జ్యోతి (యూ.కే),రామాదేవి, కుంభం ప్రదీప్ రెడ్డిలతో పాటు సహకరించిన సహచర మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. గిరిబాబు లాంటి మంచి మిత్రుణ్ణి కోల్పోవడం చాలా బాధ కలిగించిందని అన్నారు. భవిష్యత్ లో గిరిబాబు కుటుంబానికి అండగా ఉంటామని,పిల్లల చదువులకు భవిష్యత్ లో కూడా సహకారం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో పైళ్ల శ్రీనివాస్ రెడ్డి,పందిరి శ్రవణ్,శ్రీపాద సతీష్ పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | - | పరిగి | - | 966410714 |
| సి.మోహన్ | - | క్యాతనపల్లి | - | 9849720940 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492417684 |
| బోడ మమత | - | జగిత్యాల | - | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9581872881 |
| జె.రాంబాబు | - | అశ్వరరావుపేట | - | 9505678245 |
| బి.శ్రీకాంత్ | - | భద్రాచలం | - | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | - | సుజాతనగర్ | - | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టివిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| జి.కోటేశ్వరరావు | - | మధిర రూరల్ | - | 7793953443 |
| కె.సత్యం | - | పటాన్‌చెరు | - | 9866500289 |


## ఇద్దరు రేంజ్ ఆఫీసర్స్,ఓ సెక్షన్ ఆఫీసర్ సస్పెన్షన్



జన్నారం, జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి:కవ్వాల పులుల అభయారణ్యం లోని ఇద్దరు రేంజ్ ఆఫీసర్లను, ఓ సెక్షన్ ఆఫీసర్ ను నిర్మల్ ఎఫ్.డి.పి.టి వినోద్ కుమార్ సస్పెండ్ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, కలప అక్రమ రవాణా, ఓ మహిళ బీట్ ఆఫీసర్ వ్యవహారం, తదితర అభియోగాల మేరకు వారిపై వేటు వేసినట్లు సమాచారం. జన్నారం రేంజ్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, గతంలో ఇక్కడ పనిచేసి,ప్రస్తుతం దిమ్మ దుర్తి లో పనిచేస్తున్న రేంజ్ ఆఫీసర్ కల్పనాదేవి ని, చింతగూడ సెక్షన్ ఆఫీసర్ నహేదా పర్వీన్ లను సస్పెండ్ చేశారు. ఈమేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు వచ్చినట్లు స్థానిక ఎఫ్.డి.ఓ మాధవరావు తెలిపారు. సస్పెన్షన్ ఉత్తర్వులను వారికి పంపినట్లు ఆయన పేర్కొన్నారు.

## బేడ, బుడగ, జంగాల పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



మేడిపల్లి, జూన్13 (ప్రజాపాలన ప్రతినిధి) :కరోనా వైరస్ వ్యాప్తి రెండోదశలో విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధించిన లాక్ డౌన్ సందర్భంగా మల్లాపూర్ జున్నురం కొట్రస్ కాలనీలో నివశిస్తున్నా బేడ బుడగ జంగాల పేద కుటుంబాలకు రాష్ట్ర ఉపాధ్యక్షులు గగనం వెంకటస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బేడా బుడగ జంగం జాతీయ ఉపాధ్యక్షులు తూర్పాటి పాండు, తూర్పాటి హనుమంతు, బేడ బుడగ జంగం దండు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, విద్యార్థి సంఘం యూత్ అధ్యక్షులు కొండపల్లి గిరి హాజరై బేడ బుడగ జంగాల పేదలకు బియ్యం, పప్పు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ అధ్యక్షులు గగనం దుర్గాప్రసాద్, కడమంచి శంకర్, గిరి, బిసయ్య, తూర్పాటి శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 10లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులు ప్రారంభోత్సవం



మేడిపల్లి, జూన్13 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 8వ డివిజన్ బీబీ సాహెబ్ మఖ్త అమృత కాలనీలో మున్సిపల్ జనరల్ ఫండ్ రూ10.00లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ తో కలిసి నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ శ్రీనివాస్, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, పండ్ల కిషన్ గౌడ్, కాలనీ వాసులు, వార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 22 లక్షలతో బీటీ రోడ్ పనులు ప్రారంభించిన కార్పొరేటర్

బాలపూర్,జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి: అంచలంచలుగా డెవలప్మెంట్ అవుతాయని కాలనీ వాసులతో స్థానిక కార్పొరేటర్ అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తొమ్మిదో డివిజన్ కార్పొరేటర్ పెండ్యాల శివ పార్వతి నరసింహ్మ ఆధ్వర్యంలో రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... నంది హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 3 నుండి శివాలయం గుడి వరకు బిటి రోడ్డు ను మున్సిపల్ కార్పొరేషన్ నిధుల నుండి 22 లక్షల రూపాయలతో నిర్మాణం చేయడం జరిగిందని పేర్కొన్నారు. కాలని వారితో అంచెలంచెలుగా అభివృద్ధి జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి పనులకు అంతరాయం జరగకుండా ముందుకు సాగుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ్మ, స్థానిక కార్పొరేటర్ పెండ్యాల శివపార్వతి ,కాలనీ వాసులు విజయ్ కుమార్,రవి,సత్తిబాబు,రాంరెడ్డి,పాండు నాయక్,మోనా చారి తదితరులు పాల్గొన్నారు.



# బిసి నోట్‌బుక్

# న్యాయస్థానాల్లో సామాజిక శాస్త్రవేత్తలు



ఈ క్లాజును, రాజ్యాంగ 1వ సవరణ చట్టం, 1951 ద్వారా 15వ ఆర్టికలుకు జతపరచడం జరిగింది. ఈ క్లాజు వెనుకబడిన తరగతులకు చెందిన వారి హితములను పరిరక్షించుట కొరకు ప్రత్యేక నిబంధనలను చేయడానికి రాజ్యానికి, వీలు కల్పిస్తున్నది. కనుక ఈ 15(4)వ ఆర్టికల్ చాలా బలమైనది.

కేశవానంద భారతి తీర్పు తర్వాత, సుప్రీంకోర్టు, 46వ ఆర్టికల్‌లో పొందుపరచబడి వున్న రాజ్య విధానపు ఆదేశిక సూత్రాలను అమలు పరచడానికి రాజ్యాంగంలోని 3వ భాగం ద్వారా పౌరులకు హామీ ఈయబడిన ప్రాథమిక హక్కులను త్రోసి రాజీ పడటానికి వీలు లేదని అభిప్రాయపడింది. కుల ప్రాతిపదికపై పౌరుల మధ్య విచక్షణ చూపటాన్ని నిషేధించే 15వ ఆర్టికలుకు సదరు జి.ఓ. వ్యతిరేకమైనందు వల్ల శాసనమాన్యము కాదని న్యాయస్థానం ప్రకటించింది. అప్పుడు తాత్కాలిక పార్లమెంటు 15వ ఆర్టికలుకు క్లాజు (4)ను చేర్చుట ద్వారా రాజ్యాంగ (మొదటి సవరణ) చట్టము తెచ్చింది. ఈ సవరణ ద్వారా సాంఘికముగాను, ఆర్థికముగాను, విద్యా విషయకంగాను వెనుకబడిన తరగతులకు చెందిన పౌరులకు లేదా షెడ్యూల్డు కులాలు లేదా షెడ్యూలు తెగలకు ప్రత్యేక నిబంధనలు చేయడానికి ప్రభుత్వానికి విచక్షణాధికారం లభింఎచింది. అఇఅయతే, రాజ్యాంగంలో ఎక్కడ గాని, వెనుకబడిన తరగతులు అనే పదం నిర్వచించబడలేదు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశిక సూత్రాలను అమలు పరచడానికి తమ శక్తిమేరకు కృషి చేస్తున్నాయి. గత 70 సంవత్సరాల్లో, అన్నీ కాకపోయినప్పటికీ కొన్నయినా ఆదేశిక సూత్రాలను అమలు పరచడంలో మంచి ప్రగతిని సాధించాయి. 31(బి)వ ఆర్టికలు దీనికి మంచి ఉదాహరణ. ఈ ఆర్టికలు క్రింద ప్రభుత్వం జమీందారీ మరియు జాగీర్‌దారీ వ్యవస్థలను రద్దు చేసింది.

వ్యవసాయ భూములు కొందరి వద్దనే కేంద్రీకరించబడకుండా నివారించడానికి, వివిధ రాష్ట్రాలు అనేక శాసనాలు చేశాయి. వ్యవసాయ సంస్కరణల చట్టాలను రక్షించడానికి, రాజ్యాంగాన్ని సవరించి, అందులో 9వ షెడ్యూలును చేర్చడం జరిగింది. ఇలా శిస్తు కోసం, భూమి, నీరు, వనాలు, ప్రకృతి సంపద, సహజవనరులపై అధికారమిస్తే ప్రాథమిక, వ్యక్తిగత హక్కుగా హక్కు కల్పిస్తే... ఒకసారి అధికారమిస్తే దాన్ని తొలగించడానికి, ఎంత కష్టమో 9వ షెడ్యూల్‌లోని పట్టిక చూస్తే తెలుస్తుంది. అంబేద్కర్ చెప్పినట్లు భూముల జాతీయకరణ చేసి ఉంటే ఇన్ని అవస్థలు, ఇన్ని రాజ్యాంగ సవరణలు అవసరమయ్యేవే కావు. వారు అన్ని రంగాల్లో ఎదిగిన తర్వాత వాటిని వదిలేయడం వల్ల వారికి కలిగిన నష్టం అంటూ పెద్దగా లేకపోవడం జరిగింది. అనగా ఆ సామాజిక వర్గాలే సమస్త రంగాల్లో సాధికారికత కొనసాగుతూనే వస్తున్నాయి.

ఆర్థిక ప్రజాస్వామ్యం తేవడానికి అనేక మార్గాలు ఉన్నప్పటికీ, ఆదేశిక సూత్రాలలో నిర్ణీత విషయాలనే ఉద్దేశపూర్వకంగా ఉపయోగించాం. తమదైన శైలిలో ఆర్థిక ప్రజాస్వామ్యం నెలకొల్పడానికి ప్రజలు వివిధ రీతుల్లో ఆలోచించుకోవడానికి చాలినన్ని అవకాశాలు కల్పించాం. వారు తమకు నచ్చిన రీతిలో క్రియాన్వితం కావడానికి పూర్తి అవకాశం వుంది. 1) రాజకీయ ప్రజాస్వామ్యాన్ని స్థాపించడం, 2) ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం, 3) సామాజికంగా, సాంస్కృతికంగా వివక్షతలు లేని అసమానతలు లేని ప్రజాస్వామ్యాన్ని, సామాజిక వ్యవస్థగా పరిణతి చెందించడం మన ఆదర్శం.

భారత ప్రజలను నిశ్చయాత్మక భావనల నుండి విడుదల చేయడం. గత కొన్ని శతాబ్దాలుగా సమాజం ద్వారా స్వభావం ద్వారా లేదా ఆజ్ఞల ద్వారా నిద్రాణదశలో వున్న వారిని మేల్కొలిపి వారి ఎదుగుదలను నిరోధిస్తున్న భౌతిక పరిస్థితుల నుండి వారిని రక్షించడం ఆదేశిక సూత్రాల అంతిమ లక్ష్యం అని మర్చిపోకూడదు.

డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఇలా ప్రకటించారు. బ్రిటీషు కాలనీలు మరియు "ఈ ఆదేశిక సూత్రాలు, భారత ప్రభుత్వ చట్టం, 1935 క్రింద భారతదేశంలోని గవర్నరు జనరలు మరియు ఇతర గవర్నర్లకు బ్రిటీషు ప్రభుత్వం జారీ చేసిన సూచనల పత్రాల వంటివి. ఇదివరలో ఆదేశిక సూత్రాలను కేవలం సంసూచనల పత్రాలుగా పిలిచేవారు. తేడా అంతా, అవి శాసన నిర్మాతలకు, కార్యనిర్వాహక వర్గానికి ఇవ్వబడినవి. అధికారం చేజిక్కించుకొనినవారు, వారు కోరినదల్లా చేయడానికి వీలులేదు. వారు అధికారమును వినియోగించుటలో ఆదేశిక సూత్రాలుగా పిలువబడే ఈ సంసూచనా పత్రాలను గౌరవించవలసి వుంటుంది. వీటిని పట్టించుకోకపోవడానికి వీల్లేదు."

ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల మధ్య సంబంధం: ప్రాథమిక హక్కులు, న్యాయ రీత్యా సమర్ధించదగినవి. అనగా న్యాయస్థానముల ద్వారా అమలుపరచవచ్చు. కాగా ఆదేశిక సూత్రాలు, న్యాయ రీత్యా సమర్ధించదగినవి కావు స్వభావతః ప్రాథమిక హక్కులు వ్యక్తిని ఆశ్రయించివుండగా, ఆదేశిక సూత్రాలు, సంగం యొక్క సామాజిక, ఆర్థిక సంక్షేమం చుట్టూ పరిభ్రమిస్తూ ఉంటాయి. భారత రాజ్యాంగంలోని 32వ ఆర్టికలు, ప్రాథమిక హక్కుల అమలుకొరకు ఉద్దేశించబడింది. కాగా 32వ ఆర్టికలు, ఆదేశిక సూత్రాలు అమలుపరచదగినవి కావని పేర్కొంటున్నది. అయితే ఈ 37వ ఆర్టికలు, రాజ్య విధానానికి సంబంధించిన ఆదేశిక సూత్రాలు, ప్రభుత్వ పరిపాలనకు మూలాధారమని, ప్రభుత్వం, శాసనాలను రూపొందించుటలో ఈ సూత్రాలను వర్తింప చేయాలని పేర్కొంటున్నది. న్యాయ వ్యవస్థ బీసీ, ఎస్సీ, ఎస్టీ, రిజర్వేషన్లను, మహిళా రిజర్వేషన్లను పూర్తి స్థాయిలో సమర్ధిస్తూ రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించి తీర్పులు వెలువరించినప్పుడు సమాజంలో వారు సంఘ సంస్కర్తలుగా, వైతాళికులుగా ప్రశంసలు అందుకుంటారు. సరిగ్గా అలాంటి పనిలో భాగంగా కేశవానంద భారతీ *vs.* స్టేట్ ఆఫ్ కేరళ (AIR 1973 SC 1461) కేసులో, సుప్రీంకోర్టు, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, పరస్పర అనుపూరకాలుగా ప్రకటించింది. ఆదేశిక సూత్రాలు లక్ష్యాలను నిర్ణయించగా, ప్రాథమిక హక్కులు, ఆ లక్ష్యసాధనకు మార్గాలుగా అభివర్ణించింది.

పూర్వం అన్ని రోగాలకు ఒకే వైద్యుడుండేవాడు. ఇప్పుడు అనేక స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు వస్తున్నారు. అలాగే న్యాయ వ్యవస్థలో కూడా అనేక రంగాలకు సంబంధించిన ప్రత్యేక స్పెషాలిటీలు వివిధ రూపాల్లో ముందుకు వచ్చాయి. డాక్టర్ల కొడుకులు, బిడ్డలే తర్వాత స్పెషలిస్టు డాక్టర్లు అయినట్టు న్యాయ వ్యవస్థల్లో అత్యున్నత స్థానాల్లోకి ఆయా సామాజిక వర్గాలు కొన్ని మాత్రమే అందుకోగలుగు తున్నాయి. మెజారిటీ సామాజిక వర్గాలు అందుకోలేక పోతున్నాయి. మెజారిటీ ప్రజలకోసం వారి అభివృద్ధికోసం ఏర్పాటు చేస్తూ వస్తున్న ఎస్సీ కమిషన్, ఎస్టీ కమిషన్, బీసీ కమిషన్, మైనారిటీ కమిషన్, మహిళా కమిషన్ వంటి కేంద్ర, రాష్ట్ర, రాజ్యాంగబద్ధ సంస్థలు, వారి వారి సామాజిక అంశాల పట్ల, ఉపాధి, ఉద్యోగ, అభివృద్ధి, రిజర్వేషన్లు మొదలైనవాటిపట్ల రాష్ట్ర కమిషన్లు, కేంద్ర కమిషన్లు పూర్తిస్థాయి న్యాయ వ్యవస్థలుగా పూర్తి అధికారాలు సంక్రమింపజేయడం అవసరం.

ఆయా విభాగాలకు, రంగాలకు సంబంధించిన విషయాల్లో తుది నిర్ణయం సుప్రీంకోర్టు, హైకోర్టులు కాకుండా, ఆయా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళా కమిషన్లు చేసేవి తుది తీర్పులుగా పరిగణించాల్సిన చారిత్రక ఆవశ్యకత ఏర్పడింది. సమాచార హక్కు చట్టం ద్వారా మాడభూషి శ్రీధర్ వంటి కేంద్ర సమాచార హక్కు కమిషనర్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థాయిలో తీర్పులు యివ్వడం గమనిస్తూనే ఉన్నాము. అలాంటి తీర్పులు వెంటది వెంట బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళా కమిషన్‌లు ఇచ్చేవిధంగా రాజ్యాంగంలో చేర్పులు, ఆయా కమిషన్లకు అధికారాలు, సిబ్బంది నియామకాలు జరిగినపుడు ఆయా సామాజిక వర్గాలకు సామాజిక న్యాయం, సామాజిక అభివృద్ధి వెంటది వెంట అందుతుంది. ఇదొక చారిత్రక నూతన ఆవశ్యకత.

### రాజ్యాంగం రాసింది న్యాయమూర్తులు కాదు. దానిని వ్యాఖ్యానిస్తున్నది మాత్రం న్యాయమూర్తులు

రాజ్యాంగ నిర్మాతలు వలస పాలకులు 1858 నుండి 1909, 1919లో, 1935లో, 1946లో సమాజ పరిణామాలను అనుసరించి రాజ్యాంగాన్ని రాసుకుంటూ, మార్చుకుంటూ వచ్చారు. 1950 జనవరి, 26వ తేదీ నుంచి రాజ్యాంగాన్ని మార్చే బదులుగా రాజ్యాంగానికి సవరణలు చేర్చుకుంటూ వచ్చారు. రాజ్యాంగ పరిషత్ సభ్యుడు, రాజ్యాంగం డ్రాఫ్ట్ కమిటీ సభ్యులు, న్యాయమూర్తులు కారు. చట్టం, న్యాయం, రాజనీతి, సామాజిక న్యాయం, ధర్మం, రాజకీయాలు తెల్సిన వారు. సమాజ పరిణామాన్ని గుర్తెరిగిన వారు. వారి చేతుల్లో రాజ్యము రూపొందించబడింది. న్యాయమూర్తులు రాజ్యాంగాన్ని రూపొందించలేదు. రాజ్యాంగ రూపకర్తలు ప్రజాప్రతినిధులే. రాజ్యాంగానికి కర్త,కర్మ,క్రియ రాజ్యాంగ పరిషత్ సభ్యులు ప్రజా ప్రతినిధులే. రాజ్యాంగం అనే విగ్రహాన్ని చెక్కింది వారు. దానికి పవిత్రమైన గుడి కట్టింది వారు. ఆ విగ్రహానికి గుడికి పూజారిగా, కాపలాదారిగా న్యాయమూర్తులు స్థిరపడ్డారు. న్యాయమూర్తులు రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వాములుగా ఎన్నడూ లేరు. నేటికీ రాజ్యాంగ నిర్మాతలు ప్రజాప్రతినిధులే.

### న్యాయస్థానాల్లో సామాజిక శాస్త్రవేత్తలు

రాజ్యాంగ పరమైన అంశాలకు విషయాలను వివరించడం, వ్యాఖ్యానించడం, విశ్లేషించడం, సామాజిక న్యాయం అందించడం సామాజిక శాస్త్రవేత్తలకు భాగస్వామ్యం లేకపోవడం విచారకరం. నూతన న్యాయస్థానాల్లో రాజ్యాంగాన్ని వివరించడంలో, అనువదించడంలో సామాజిక శాస్త్రవేత్తల రాజనీతి శాస్త్రవేత్తల అవసరం ఎంతైనా ఉంది. అలాంటి వారిని ఉన్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తులుగా తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. అప్పుడే రాజ్యాంగ నిర్మాతల వంటి ఒక దార్శనిక వర్గానికి న్యాయస్థానాల్లో కొంతైనా చోటు లభిస్తుంది. లేని ఎడల భారత రాజ్యాంగాన్ని మొత్తం న్యాయమూర్తులే ఆక్రమిస్తారు. రాజ్యాంగ ధర్మాసనాలు సామాజిక శాస్త్రవేత్తల భాగస్వామ్యంతో పునర్నిర్మించడం అవసరం. అందుకు 50,60 ఏళ్లు పై బడిన మాజీ గవర్నర్‌లు, మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధాన మంత్రులు,రిటైర్డ్ లా సెక్రటరీలు,రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. అధికారులు, రిటైర్డ్ వైస్ ఛాన్సలర్లు, రిటైర్డ్ ప్రొఫెసర్లు, సామాజిక ఉద్యమకారులు మొదలైన వారిలో రాజ్యాంగం పట్ల అవగాహన కల్గిన వారిని హైకోర్టు, ఎంపిక చేయడం ద్వారా రాజ్యాంగానికి నూతన జవసత్వాలు అందుతాయి. ప్రజలే చరిత్ర నిర్మాతలు. ప్రజలే ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారు. అలాగే సామాజిక శాస్త్రవేత్తలను న్యాయమూర్తులుగా నియమించడం ద్వారా ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తులలో ఒక చక్కని చైతన్యవంతమైన పరిస్థితి ఏర్పడుతుంది. పోటీపడి సమాజాన్ని అధ్యయనం చేస్తారు. న్యాయస్థానాల్లో, సామాజిక శాస్త్రవేత్తల్లో కనీసం 50శాతం న్యాయమూర్తులను బీసీ,ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలనేవి తీసుకున్నపుడు సామాజిక న్యాయం ఇతోదికంగా వెల్లివిరుస్తుంది. ప్రాదేశిక, నిర్దేశిక వర్గాల ప్రాతినిధ్యంతో వీరి ఎన్నిక జరగడం ద్వారా మరింత సమగ్రత, విస్తృతి పెరుగుతుంది.

రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వాములను, ప్రజలకు జవాబుదారీలేని న్యాయవ్యవస్థ చేతుల్లో రాజ్యాంగం గుల్లో దేవుడు పూజారి తలుపులు,తాళాలకు బంధీ కావడం విచారకరమైన విషయం. రాజ్యాంగ నిర్మాతలకు నిరంతరం న్యాయవ్యవస్థలో ఉండడం ద్వారా న్యాయమూర్తుల పరిధిని, పరిమితిని స్పష్టంగా గీతగీసి తెల్పినట్టవుతుంది. రాజ్యాంగపరమైన సమీక్షలను, తీర్పులను వెలువరించినప్పుడు వాటిని సమీక్షించే సలహా మండలి రాజ్యాంగ నిపుణులతో, సామాజిక శాస్త్రవేత్తలతో ఒక ప్రత్యేక వ్యవస్థ రాజ్యాంగ బద్ధంగా ఏర్పర్చడం ద్వారా సమాజం అడ్వాన్స్ థింకింగ్‌తో ముందుకు సాగుతుంది. ముఖ్యంగా దైనికైనా, ఎవరికైనా జవాబుదారీతనం ఉండే, చెక్ చేసే వ్యవస్థ ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ప్రస్తుతం న్యాయవ్యవస్థ ప్రపంచంలోని నియంతలకు ఉండే అధికారాలు కలిగి ఉన్నట్టు ఆచరణ కొనసాగుతుంది. వారి అభిప్రాయాలను, తీర్పులను రద్దు చేయడానికి మొత్తం భారతదేశం ఏకమై రద్దు చేయాల్సిన దుస్థితి కొనసాగుతున్నది. అనగా పార్లమెంట్ ద్వారా మాత్రమే ఆయా తీర్పులను పరిహరించడానికి రాజ్యాంగ సవరణలు చేయాల్సి వస్తున్నది. పార్లమెంటే ఈ పని చేయాల్సి రావడం అంటే మొత్తం దేశం కదిలినట్లే కదా.

ఉదాహరణకు రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు అనే న్యాయమూర్తుల అభిప్రాయాన్ని తీర్పుగా వెలువరించడంలో ఇప్పటికీ పార్లమెంటే దీన్ని తొలగిస్తూ రాజ్యాంగ సవరణ చేయలేకపోతున్నది. ప్రాదేశిక నియోజకవర్గాల ప్రాతినిధ్యం అనే మౌలిక సూత్రం ద్వారా వయోజన ఒట్టు హక్కు ద్వారా రూపొందుతున్న, కొనసాగుతున్న ప్రజాస్వామ్యం, రాజ్యాంగ స్ఫూర్తికి 50 శాతం పరిమితి అనేది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైనది. ప్రాతినిధ్యం, జనాభా, ప్రాదేశిక నియోజకవర్గాల ప్రాతినిధ్యంపై నిర్ణయించబడింది. ఉద్యోగ, విద్య, పారిశ్రామిక, కాంట్రాక్ట్, పరిపాలన, న్యాయవ్యవస్థ, సైనిక వ్యవస్థ రంగాల్లో కూడా ఇది విస్తరించి అమలు చేసినప్పుడే ప్రజాస్వామ్యం అన్ని రంగాల్లో అమలులోకి వచ్చినట్టు. అంతదాకా ఈ 50 శాతం ఓపెన్ కాంపిటీషన్ అనేది కొన్ని వర్గాలకు మాత్రమే రిజర్వ్ చేసినట్టు. ఎలాగంటే రిజర్వేషన్ వర్గాలు ఓపెన్ కాంపిటీషన్‌లో వీటిని 50 శాతానికి మించి సాధించగలిగేది అయితే అసలు రిజర్వేషన్ అవసరమే అదృశ్యమవుతుంది కదా!. అనగా 50 శాతం రిజర్వేషన్ కూడా వాళ్ళు పొందలేకపోవడం వల్లనే రిజర్వేషన్‌లు అవసరమయ్యేది. చాలాసార్లు ఓపెన్ కాంపిటీషన్‌లో ఎన్నికైన రిజర్వేషన్ వర్గాలను కూడా స్లైడింగ్‌లో రకరకాల పద్ధతిలో ఆయా రిజర్వేషన్ పరిధిలోకి కుదించి కేటాయిస్తున్నారు. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో పి. రాజశేఖర్ అనే విద్యార్థి కార్డియాలజీ సూపర్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. రోస్టర్ ప్రకారం ఆయనకు అవకాశం లేదని, ఢిల్లీ ఎయిమ్స్‌లో ప్రవేశాన్ని నిరాకరించారు. ఆయన ఎస్సీ కాబట్టి, ఎస్సీ రోస్టర్ ప్రకారం ఇవ్వాలని ప్రతిపాదించి నిరాకరిస్తే, ఆయన అడ్మిషన్ కోసం ఎంతో సంఘర్షించాల్సి వచ్చింది. చివరికి అడ్మిషన్ పొందడం జరిగింది. ఇలా ఎన్నో రకాల మోసాలు, తప్పుడు వ్యాఖ్యానాలతో ఓపెన్ కాంపిటీషన్‌లో గెలిచివచ్చినవాళ్ళు కూడా నిరాకరించడంవల్లనే, రిజర్వేషన్‌లు పరిమితం చేయడంవల్లనే 27 శాతం నిండాల్సిన ఓబీసీ సీట్లు, ఉద్యోగాలు 7–11 శాతానికి మాత్రమే పరిమితం కావడం జరుగుతున్నది. అందువల్ల ప్రాదేశిక నియోజకవర్గాల ప్రాతినిధ్యం వల్లనే, జనాభా ప్రాతినిధ్యం, జనాభా దామాషా మేరకు అన్ని రంగాల్లో అభివృద్ధి వికాసం, అవకాశం, రక్షణలు, ప్రత్యేక ఏర్పాట్లు అమల్లోకి రావడం, అందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు చేయడం అవసరం.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## అంబేద్కర్ సెంటర్లో రూ 6 లక్షలతో డ్రైనేజీ పనులు ప్రారంభం

మధిర,జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీరడ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్, కమిషనర్ రమాదేవి.మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సహకారంతో మున్సిపాలిటీలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ సెంటర్లో 6 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను కమిషనర్ రమాదేవి తో కలిసి పరిశీలించారు. డ్రైనేజ్ పనులకు ఆ ప్రాంత ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.



## టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి పలువురు చేరిక

మంచిర్యాల, జూన్ 13, ప్రజాపాలన ప్రతినిధి:మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణానికి చెందిన టీ.ఆర్.ఎస్. మైనార్టీ నాయకుడు ఖాలీద్ ఆ పార్టీని వీడి వంద మంది అనుచరులతో కలసి ఆదివారం మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ప్రేమసాగర్ రావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ఖాలీద్ కాంగ్రెస్ గూటికి చేరుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆ పార్టీ నాయకులు రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.





# ఐటమ్ గర్ల్ కాదు స్పెషల్ గాళ్ ఇందుకే!




గ్లామర్ ఎలివేషన్ లో ట్రెండ్ సెట్టర్ గా నిలుస్తున్నారు యాంకర్ కం నటి అనసూయ. రంగస్థలం రంగమ్మత్తగా తనకు దక్కిన పాపులారిటీని ఏమాత్రం మిస్ యూజ్ చేయని అనసూయ ఈ గ్లామర్ ప్రపంచానికి తనదైన స్పెషల్ ట్రీట్ నిస్తూ హాట్ టాపిక్ గా మారుతున్నారు. ఇటీవల ఈ అందాల యాంకర్ బుల్లితెర కార్యక్రమాల్ని మించి సినిమాలకు సంతకాలు చేస్తూ.. క్రేజు పరంగా ఏ ఇతర యాంకరు తన దరిదాపుల్లో లేరని నిరూపిస్తున్నారు. ఇప్పటికిప్పుడు అనసూయ ఖాతాలో అరడజను క్రేజీ సినిమాలున్నాయి. అల్లు అర్జున్ .. రవితేజ.. రమ్యకృష్ణ... విజయ్ సేతుపతి వంటి పెద్ద స్టార్ల సినిమాల్లో నటిస్తూ అనసూయ తన పాపులారిటీని మరింతగా పెంచుకుంటున్నారు. ఇక ఇన్ స్టా మాధ్యమంలో అనసూయ వరుస ఫోటోషూట్లు యువతరంలో జెట్ స్పీడ్ తో వైరల్ అవుతున్నాయి. తాజాగా రెడ్ డిజైనర్ ఫ్రాకులో అనసూయ అందచందాలు యువతరాన్ని కవ్విస్తున్నాయి. పొట్టి ఫ్రాకులో ఎంతో స్టైలిష్ గా ఫోజులిస్తున్న అనసూయ ఫ్రీస్టయిల్ కి ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రతిభతో పాటు పబ్లిసిటీ అవసరం ఇక్కడ. అందుకు తగ్గట్టే తన కెరీర్ ని మలుచుకుంటున్న తీరు ప్రశంసనీయం. తాను ఐటమ్ గర్ల్ ని కాదని గడుసుతనం చూపించిన అనసూయ కచ్చితంగా స్పెషల్ గాళ్ అని నిరూపిస్తున్నారు

# హాలీవుడ్ జంపైన నటి త్రివిక్రమ్ తో?




సూపర్ స్టార్ రజనీకాంత్ కాలా చిత్రంలో నటించింది హ్యూమా ఖురేషి. అంతకుముందు బాలీవుడ్ లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించిన ఈ బ్యూటీ టాలీవుడ్ లోనూ అడుగుపెట్టనుందని చాలా కాలంగా కథనాలొస్తున్నాయి. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఓ భారీ చిత్రంలో నటించేందుకు సంతకం చేయనుందని ఇటీవల కథనాలొచ్చాయి. మరోవైపు హ్యూమా హాలీవుడ్ లోనూ తొలి అడుగులు వేస్తోంది. ప్రఖ్యాత దర్శకుడు జాక్ స్నైడర్ దర్శకత్వం వహించిన నెట్ ఫ్లిక్స్ చిత్రంలో హ్యూమా నటించింది. అనురాగ్ కశ్యప్ తెరకెక్కించిన గ్యాంగ్స్ ఆఫ్ వాస్సేపూర్ చిత్రంతో తొమ్మిదేళ్ల క్రితం హ్యూమా బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. కొన్ని ఏళ్ళుగా హాలీవుడ్ నుంచి ఆఫర్లు అందుకుంటున్నా వీలుపడలేదు. ఎట్టకేలకు జాక్ స్నైడర్ జోంబీ హీస్ట్ యాక్షన్-థ్రిల్లర్ ఆర్మీ ఆఫ్ ది డెడ్‌లో ఒక భాగం. నెట్ ఫ్లిక్స్ లో ఇది విడుదలైంది. దేవ్ బటిస్టా-టిగ్ నోటారో కూడా ఇందులో నటించారు. ఖురేషి ఈ చిత్రంలో గీతా అనే ఒంటరి తల్లిగా నటించారు. ఆమె యుద్ధ వినాశనానికి గురైన లాస్ వెగాస్ వెలుపల నిర్బంధ శిబిరంలో నివసిస్తుంది. ఇది హాలీవుడ్ లో మొదటి ప్రయత్నం. భారతదేశంలో ఒకే సమయంలో బహుళ ప్రాజెక్టులలో పనిచేయడం అలవాటు.. కానీ ఈ చిత్రం కోసం వారు నా రెండున్నర నెలల సమయం ఖర్చు చేయించారని హ్యూమా తెలిపింది. బాలీవుడ్ లోనూ హ్యూమా కెరీర్ పరంగా బిజీగా ఉంది.

# సోషల్ మీడియా వీడాలనుకున్నా సెకండ్ వేవ్ వల్ల..!



టాలీవుడ్ లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ రష్మిక మందన్నా. ఈ ముద్దుగుమ్మ అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. తెలుగులో ఛలో సినిమా తో పరిచయం అయ్యి గీత గోవిందం సినిమా తో నిలదొక్కుకుని వరుసగా సినిమాలు చేస్తూ క్రేజీ బ్యూటీగా మారిపోయింది. ప్రస్తుతం తెలుగులోనే కాకుండా తమిళం.. హిందీ మరియు కన్నడం సినిమాల్లో కూడా నటిస్తున్న ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్ గా ఉంటుంది. తక్కువ సమయంలోనే ఇన్ స్టా గ్రామ్ లో ఈమెకు భారీ ఫాలోవర్స్ అయ్యారు. నెట్టింట తెగ సందడి చేసే ఈ అమ్మడు ఇటీవల సోషల్ మీడియాను వదిలేయాలని భావించిందట. రష్మిక ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని గురించి మాట్లాడుతూ.. తాను కొన్ని వారాల క్రితం మానసిక ప్రశాంతత కోసం సోషల్ మీడియాను వదిలేయాలనుకున్నాను. సోషల్ మీడియా కు పూర్తిగా దూరంగా ఉండాలని భావించిన తాను కరోనా సెకండ్ వేవ్ నేపథ్యంలో కొనసాగుతున్నట్లుగా చెప్పుకొచ్చింది. నేను నా టీమ్ సెకండ్ వేవ్ కాస్త కఠినంగా ఉండబోతుందని తెలుసుకున్నాం. అందుకే ఈ సమయంలో సోషల్ మీడియా ద్వారా సాయం చేస్తున్న వారికి మానసికంగా కృంగిపోయిన వారికి అండగా నిలవాలనుకున్నాను. అందుకే సోషల్ మీడియా ద్వారా స్ప్రెడ్డింగ్ హోప్ ను ప్రారంభించాను. దాని ద్వారా ఎంతో మంది జీవితాల్లో ఆశను నింపానని భావిస్తున్నట్లుగా రష్మిక చెప్పుకొచ్చింది. సోషల్ మీడియా లో ముందు ముందు కొనసాగే విషయమై రష్మిక క్లారిటీ ఇవ్వలేదు. మానసిక ప్రశాంతత కోసం సోషల్ మీడియా ను వదిలేయాలని భావించిన రష్మిక ఆ నిర్ణయాన్ని మార్చుకుని కొనసాగేందుకు సిద్దం అవ్వడం అభిమానులను ఆనందాన్ని కలిగిస్తుంది. ఇక రష్మిక సినిమాల విషయానికి వస్తే తెలుగులో పుష్ప తో పాటు మరో రెండు మూడు సినిమాలు కమిట్ అయ్యింది. హిందీలో రెండు సినిమాలు తమిళంలో ఒక సినిమా కన్నడంలోనూ రష్మిక నటిస్తూ బిజీగా ఉంది.

# ఆదిపురుష్ 'రావణ్' స్పెషల్ అప్డేట్




ప్రభాస్ బాలీవుడ్ మూవీ 'ఆదిపురుష్' షూటింగ్ కరోనా సెకండ్ వేవ్ కారణంగా వాయిదా పడ్డ విషయం తెల్సిందే. లేదంటే ఇప్పటి వరకు షూటింగ్ ను హైదరాబాద్ లో ప్రారంభించే వారు. హైదరాబాద్ లో సుదీర్ఘ షెడ్యూల్ తో సినిమా మెజార్టీ షూటింగ్ పూర్తి చేయాలనుకున్నారు. కాని కరోనా సెండ్ వేవ్ ఓమ్ రౌత్ ప్లాన్స్ అంతా రివర్స్ అయ్యేలా చేసింది. ఆదిపురుష్ సినిమా రెగ్యులర్ షూటింగ్ మళ్లీ మొదలు పెట్టడంకు సరైన సమయం కోసం వెయిట్ చేస్తున్నారు. హైదరాబాద్ లో సుదీర్ఘ షెడ్యూల్ కు ముందు ముంబయిలో కొన్ని రోజుల చిన్న షెడ్యూల్ ను ప్లాన్ చేస్తున్నారట. ఆ షెడ్యూల్ పూర్తిగా సైఫ్ అలీ ఖాన్ పైనే ఉంటుందట. లంకేశ్వరుడు రావణుడి పాత్రలో సైఫ్ అలీ ఖాన్ నటిస్తున్న విషయం తెల్సిందే. సినిమాలో ఆయన పాత్ర కూడా హీరో రేంజ్ లో ఉంటుందని అంటున్నారు. అలాంటి రావణ్ పాత్రకు సంబంధించిన కీలక సన్నివేశాలను ముంబయిలో ప్రత్యేకంగా వేసిన సెట్టింట్ లో తెరకెక్కించబోతున్నారు. ముంబయి షెడ్యూల్ ను ముగించిన వెంటనే సైఫ్ అలీ ఖాన్ తో సహా మొత్తం యూనిట్ కూడా హైదరాబాద్ చేరుకుంటారని సమాచారం అందుతోంది. హైదరాబాద్ లో షూటింగ్ కోసం ఇప్పటికే పలు చోట్ల ఏర్పాట్లు జరుగుతున్నట్లుగా చెబుతున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులు ఎదురు చూస్తున్న ఆదిపురుష్ సినిమా షూటింగ్ ను ఈ ఏడాది చివరి వరకు పూర్తి చేసేలా ఓమ్ రౌత్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇప్పటికే సినిమా ను వచ్చే ఏడాది ఆగస్టులో విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించిన విషయం తెల్సిందే.

# మాస్ మహరాజ్ "క్రాక్"తో మళ్లీ హంగామా షురూ.!




మాస్ మహరాజ్ రవితేజ హీరోగా నటించిన లేటెస్ట్ మాస్ ఎంటర్టైనర్ చిత్రం "క్రాక్". దర్శకుడు గోపిచంద్ మలినేని తెరకెక్కించిన ఈ చిత్రం ఈ ఏడాది విడుదల కాబడిన మొదటి సినిమాగా వచ్చి కేవలం 50 శాతం సీటింగ్ తోనే భారీ హిట్ గా నిలిచింది. అంతే కాకుండా రవితేజ కెరీర్ లో కూడా హైయెస్ట్ గ్రాసర్ గా కూడా నిలబడింది. మరి కరోనా ఫస్ట్ వేవ్ తర్వాత థియేటర్స్ లోకి వచ్చిన రెండో చిత్రంగా వచ్చిన క్రాక్ మళ్లీ హంగామా చేసేందుకు సిద్ధం అయ్యింది. ఈ రెండో వేవ్ అనంతరం వైజాగ్ జగదాంబ థియేటర్ లో ఈరోజు మార్నింగ్ ఒక షో తో మళ్లీ థియేటర్ తలుపులు తెరిచిందిగా మారింది.. దీనితో మళ్లీ మూవీ లవర్స్ ఆనందం వ్యక్తం చేస్తుండగా సినీ ప్రముఖులు కూడా క్రాక్ రిలీజ్ పై ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. మరి ఇదే కంటిన్యూ అయ్యి మరిన్ని సినిమాలు విడుదల కావాలని ఆశిద్దాం..

# అమ్మ నోట్లోంచి ఊడిపడినట్టే ఉన్న బుల్లి అశిన్ ని చూశారా?



మాజీ ప్రపంచసుందరి ఐశ్వర్యారాయ్ కుమార్తె ఆరాధ్య బచ్చన్ కి ఉన్న ఫాలోయింగ్ తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ కుమార్తె సితార ఘట్టమనేని.. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హకు వెబ్ మాధ్యమంలో జాతీయ మీడియాలోనూ బోలెడంత పాపులారిటీ ఫాలోయింగ్ ఉంది. కానీ కొందరు స్టార్ల వారసుల గురించి తెలిసినది తక్కువే. ఒకప్పటి సౌత్ స్టార్ హీరోయిన్ అసిన్ కి 3 సంవత్సరాల కుమార్తె అరిన్ ఉందన్న సంగతి తక్కువమందికే తెలుసు. అరిన్ కి ఇతరుల్లా మీడియా ఫోకస్ కూడా తక్కువే. అరిన్ వివరాల్లోకి వెళితే.. ఈ క్యూటీ ఇప్పటికే కథక్ నేర్చుకుంటోంది. బుల్లి బుజ్జి అసిన్ తన డ్యాన్స్ క్లాస్ కోసం సిద్ధమవుతున్నప్పటి ఫోటోలను ఇంతకుముందు అభిమానులకు షేర్ చేశారు అశిన్. అసిన్ కుమార్తె అరిన్ పసుపు పూల ప్రింటెడ్ కుర్తా-పైజామా ధరించి కనిపించింది. లవ్ లీగా అలా మౌనంగా నిలబడిన అరిన్ ఎంతో ముద్దొచ్చేస్తోంది. వీకెండ్ కథక్ ప్రాక్టీస్.. 3 సంవత్సరాల వయస్సు అనే క్యాప్షన్ తో అసిన్ ఈ ఫోటోని పంచుకున్నారు. అరిన్ 2020 అక్టోబరు నాటికి మూడు సంవత్సరాల కిడ్. అసిన్ తన పుట్టినరోజు వేడుకల ఫోటోలను కూడా అప్పట్లో ఇన్ స్టాగ్రామ్ లో పంచుకున్నారు. అరిన్ రేన్ (ఆమె పేరు - మొదటి అక్షరం .. ఇంటిపేరు.. రాహుల్ లో మొదటి అక్షరం కలయిక తో సరళమైన పేరు ను సృష్టించామని అశిన్ తెలిపారు. అసిన్ మైక్రోమాక్స్ మొబైల్స్ సహ వ్యవస్థాపకుడు రాహుల్ శర్మను 2016 లో వివాహం చేసుకున్నారు. క్రైస్తవ - హిందూ వేడుకలలో 19 జనవరి 2016 న ఈ జంట వివాహం చేసుకున్నారు. ఘజిని-రెడీ(హిందీ)- హౌస్ ఫుల్ 2 -ఖిలాడి 786 వంటి సినిమాల్లో అశిన్ కనిపించింది. బాలీవుడ్ లో ఆమె చివరి చిత్రం ఆల్ ఈజ్ వెల్ 2015 లో విడుదలైంది. ఆమె పెళ్లి తర్వాత నటనా వృత్తిని విడిచిపెట్టింది. 2016 లో బాలీవుడ్ కు తిరిగి వచ్చే ఆలోచన తనకు లేదని పునరుద్ఘాటిస్తూ ఒక పోస్ట్ ను అశిన్ పంచుకుంది. పెళ్లికి ముందే సినిమాలు బ్రాండ్ల ప్రమోషన్ బాధ్యతల్ని పూర్తి చేసానని అశిన్ తెలిపారు.

# హిందీ అల వైకుంఠపురములో ఇదీ సంగతి



2020 సంక్రాంతి బ్లాక్ బస్టర్ అల వైకుంఠపురములో ప్రకంపనాలు ఏడాది అయినా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ సినిమా మ్యూజికల్ చార్ట్ బస్టర్ గా నిలవడంతో ఇందులోంచి చాలా ట్యూన్లు నిరంతరం యువతరంతో కనెక్ట్ అయ్యి వినిపిస్తూనే ఉన్నాయి. అల్లు అర్జున్ - పూజా హెగ్డే జంటకు ఇరుగు పొరుగు పరిశ్రమలోనూ ఇమేజ్ పెంచిన చిత్రమిది. అల వైకుంఠపురములో టాలీవుడ్ లోనే కాకుండా ఇతర భాషల్లోనూ రిలీజై విజయవంతమైంది. త్రివిక్రమ్ మార్క్ ఫన్ రొమాన్స్ ఎంపిక చేసుకున్న పాయింట్ పెద్ద రేంజులోనే వర్కవుటయ్యాయి. ఎస్ రాధాకృష్ణ- అల్లు అరవింద్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. అల వైకుంఠపురములో త్వరలో బాలీవుడ్ లోనూ రీమేక్ కానుంది. కార్తీక్ ఆర్యన్ -కృతి సనోన్ జంటగా నటిస్తున్నారు. అల్లు అర్జున్- పూజా హెగ్డే పాత్రలను ఈ జోడీ తిరిగి పోషించనున్నారు. ఇటీవల కార్తీక్ ఆర్యన్ ఇన్ స్టాగ్రామ్ లో సూపర్ హిట్ బుట్ట బొమ్మా పాటకు డ్యాన్సులు ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను పంచుకున్నాడు. ప్రస్తుతం హిందీ వెర్షన్ ప్రీ-ప్రొడక్షన్ పనులు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని అతడు హింట్ ఇచ్చాడు. అల్లు అరవింద్ స్వయంగా హిందీ రీమేక్ ను నిర్మిస్తున్నారని తెలిసింది.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989